ఉదయం
304432
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
22-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 50
పుటలు : 4
వెల : 18 పైసలు

22 కే. టి బంగారు అందమైన నగలు & ఆకర్షణీయమైన నెండి పాత్రలు
మా సీలు నాణ్యతకు ప్రతిరూపము
బావాలాల్ & కం.,
నగల ఉత్పత్తిదారులు, రత్నా బజారు, మద్రాసు-1

ప్రఖ్యాత చర్మవ్యాధి నిపుణులు
Dr. C. పుహళేంది M.A.,B.T., R.I.M.P.
24-5-74 to 27-5-74
విజయవాడ శ్రీదుర్గాభవన్‌లో
బస చేయుచున్నారు
బొల్లి, మొ. చర్మవ్యాధులు, కుష్ఠు, పోలియో మొ. దీర్ఘకాలిక వ్యాధులను అపూర్వమైన ఔషధములతో నివారించగల అనుభవజ్ఞులు
త్వరపడండి— ఆరోగ్యము మీ సొంతం కండి.

ఆరు సూత్రాల పథకం కింద రు. 90 కోట్లు ప్రత్యేక సహాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు మే 21 : ఆరుసూత్రాల పథకం ప్రకారం వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి అయిదవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు రు 90 కోట్లు ఇవ్వాలని కేంద్రం ఒక పథకాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఏటారు 18 కోట్లు చొప్పున అయిదేళ్ళు ఈ డబ్బు ఇవ్వాలని వారు ఆలోచిస్తున్నారని తెలుస్తున్నారు. కేంద్ర సహాయం త్వరగా తెలియజేయడం మంచిదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ మధ్యన కేంద్రానికి చెప్పి వచ్చారు.

"ప్రయాణీకులే లేనిరైలు!"
"అసలు ఆ రైలు కిక్కడే సిబ్బంది ఉందా అని!"

వ్యవసాయ విశ్వ విద్యాలయ సిబ్బంది శ్రీముఖం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్ మే 21 : వ్యవసాయ విశ్వ విద్యాలయం సిబ్బంది కోర్కెలను అధికారులు మే నెలాఖరులోగా అంగీకరించకపోయిన పక్షంలో జూను నెలలో ఉద్యోగుల ప్రత్యక్ష చర్యకు దిగగలరని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనర్ డాక్టర్ దశరథరావు నేడు ప్రకటించారు.

రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం మినహా మిగతా అన్ని విశ్వ విద్యాలయాలు, తదితర స్థానిక సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు పెంచింపబడిన కరువు భత్యాన్ని 1—1—74 నుంచి మంజూరుచేసి వున్నాయని ఆయన అన్నారు. ఈ కారణంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలోని 5000 మంది ఉద్యోగులు నిస్పృహతో వున్నారని ప్రస్తుత దౌర్జన్యపూరణం మూలంగా వారి సహనం నశించిపోతోందని ఆయన చెప్పారు.

బీహారు రాజకీయాలపై ఢిల్లీలో నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, మే 21 : రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మను గత రాత్రి కలుసుకున్నప్పుడు బీహారు రాజకీయాలను గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

బీహారు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ సీతారాం కేసరి కూడా డాక్టర్ శర్మను, దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను విడివిడిగా కలుసుకొని సమాలోచనలు జరిపారు.

రాష్ట్ర విద్యుత్ మండలి అధ్యక్షులు

హైదరాబాదు, మే 21: శ్రీ వార్ల రామారావు విద్యుత్మండలి అధ్యక్షులుగా కొద్ది రోజులలో పదవిలో చేపడతారని విద్యుత్‌శాఖామంత్రి శ్రీ గెడ్డం రాజారాం చెప్పారు.

ఆసుపత్రిపాలయిన సారా విక్రేత

మంగళగిరి, మే 21: పెదవడ్ల పూడిలో పలువురి మృతికి, పలువురి అస్వస్థతకు కారణమయిన కల్తీ సారాను విక్రయించిన వ్యక్తి కూడా ఆసుపత్రిపాలయిన ఉదంతం ఇక్కడకు తెలియవచ్చింది.

18 వ తేదీన తన భాతాదారులందరికీ సారా విక్రయించిన తరువాత దుకాణదారుడు కూడా కొంత మద్యాన్ని సేవించాడని, తత్ఫలితంగా అతడు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యాడని తెలిసింది. అధికారులు అతడిని కూడా గుంటూరు జనరల్ ఆసుపత్రికి పంపించారు. ప్రస్తుతం అక్కడ అతడు కొలుకొంటున్నాడు.

పంజాబ్‌లో గోధుమ సేకరణ

న్యూఢిల్లీ, మే 21: పంజాబులో గోధుమల సేకరణ క్రమ క్రమంగా పెరుగుతున్నది. ఈ నెల చివరకు పది లక్షల టన్నులు కొనుగోలు కావచ్చునని భావిస్తున్నారు. అయితే గత ఏడాది ఇదే కాలంలో జరిగిన సేకరణలో ఇది సగంమాత్రమే అని రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ గురుదర్శన్ సింగ్ గోధుమల మిగులు రాష్ట్రాల మంత్రుల సమావేశంలో చెప్పారు.

భారత్ భూగర్భంలో జరిపిన అణుశక్తి ప్రయోగ పరీక్షను గురించి ఈ నెల 18 న న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో వివరిస్తున్న డాక్టర్ హెచ్. ఎన్. సేథ్నా భారత అణుశక్తి సంఘం అధ్యక్షులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి.

భారత్ అణుశక్తి పరీక్ష: వాల్డ్ హీమ్ ఆందోళన

న్యూయార్క్, మే 21: భారతదేశం అణుశక్తి పాటవ పరీక్ష జరపడం పట్ల భద్రతా రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కుర్ట్‌వాల్డ్ హీమ్ తీవ్రాందోళన వ్యక్త పరచారని సమితి ప్రతినిధి నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అన్ని రకాల అణ్వస్త్ర పరీక్షల పట్ల సమితి సర్వప్రతినిధి సభ అనేక తీర్మానాల ద్వారా విచారం వ్యక్త పరచిందని, సమగ్రమైన అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం కుదుర్చుకొనాలని గట్టిగా కోరిందని ఆయన అన్నారు.

ఈ తీర్మానాలకు అనుగుణంగా సమితి ప్రధాన కార్యదర్శి పెక్కు సందర్భాలలో తన వైఖరి నొక్కి చెప్పారని, అందువల్ల ఈ తాజా పరిణామం ఆయనకు తీవ్రాందోళన కలిగించినదని సమితి ప్రతినిధి చెప్పారు.

అమెరికా వైఖరి

తాను అణ్వస్త్ర పరీక్ష జరుపుకున్న విషయాన్ని భారత ప్రభుత్వం తమ ప్రభుత్వానికి ముందుగా తెలుపలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి జాన్‌కింగ్ నిన్న వాషింగ్టన్‌లో చెప్పారు.

అణ్వస్త్ర వ్యాప్తిని అమెరికా ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తున్నదని, దీనివల్ల ప్రపంచంలో సుస్థిరత దెబ్బతింటుందని ఆయన తెలిపారు భారతకు అమెరికా నిరసన తెలిపినదీ లేనిదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు.

నేపాల్ విచారం

కాట్మండూ, మే 21: భారతదేశం అణ్వస్త్ర పరీక్ష జరపడం పట్ల నేపాల్ విచారం వ్యక్తం పరచింది.

ప్రపంచ శాంతి ప్రయోజనాల దృష్ట్యా అన్ని రకాల అణ్వస్త్ర పరీక్షలకు నేపాల్ వ్యతిరేకమని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు

కెనడా ప్రకటన

ఒటావా, మే 21: కెనడాతో కుదుర్చుకున్న అణుశక్తి సహాయ ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘించలేదని కెనడా విదేశాంగ ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

కెనడా పై భుట్టో చేసిన విమర్శకు ఈ ప్రతినిధి సమాధానమిస్తూ, ఒకే రీతి పరికరం పై భారత్, పాకిస్తాన్‌లలో కెనడా అణుశక్తి సహాయ ఒప్పందాలు కుదుర్చుకున్నదని, ఈ ఒప్పందంలోని నిబంధనలు భారత్ ఉల్లంఘించలేదని అన్నారు.

పాకిస్తాన్ భద్రతకు అమెరికా నుంచి గట్టి హామీ పొందడానికి భుట్టో యత్నం

వాషింగ్టన్, మే 21 : భారతదేశం భూగర్భంలో అణుపేలుడు జరిపిన తరువాత తమ దేశ భద్రతకు పూర్తి హామీ పొందాలని అమెరికాను జుల్ఫికార్ అలీ భుట్టో కోరుతున్నారని పాకిస్తాను విదేశాంగమంత్రి అజీజ్ అహ్మద్ నిన్న ఇక్కడ చెప్పారు.

సెంటో సమావేశంలో పాల్గొనడానికి ఈయన ఇక్కడకు వచ్చారు.

భారత్ నుంచి అణ్వస్త్రదాడి ప్రమాదం ఏర్పడితే భద్రతా మండలిలోని శాశ్వత సభ్య దేశాల రక్షణను తాము కోరుతున్నామని ఆయన తెలిపారు.

శ్రీ అహ్మద్ ఇంకా ఇలా పేర్కొన్నారు. "పాకిస్తాన్ గగన మండలం రక్షణకు చర్యలు అవసరమని అమెరికాను కోరుతున్నాము. చైనా, భారత్‌ల మధ్య 1962 లో యుద్ధం వచ్చినప్పుడు అమెరికా ఇలాంటి రక్షణ ఏర్పాట్లు చేయగలదని పాక్ భారత్‌కు తెలిపింది.

భారతదేశం ఇప్పుడు అణ్వస్త్రరాజ్యాన్ని సందున అణ్వస్త్ర నిస్తరణ నిరోధక ఒప్పందాన్ని బలహీనపరచింది. దక్షిణాఫ్రికా, ఇజ్రేల్‌లుకూడా అణ్వస్త్ర రాజ్యాలుకావడానికి భారత్ ఈ రకంగా ప్రోత్సహిస్తున్నది. పైగా ఆసియా దక్షిణభాగంలోని దేశాలతో సంబంధాలు మెలుగుపడటం జాప్యం అవుతుంది.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించగలనని భారత్ చేసిన ప్రకటనను మేము నమ్మడంలేదు.

భారత్‌తో మేము చర్చలు జరుపవలసి వున్నది. ఉంతి, తపాల, వాణిజ్యం, ప్రయాణ సౌకర్యాలు గురించి జరుగవున్న ఈ చర్చలు ఎంతవరకు ఫలిస్తాయో నేను చెప్పలేను. భారత్‌పట్ల మాకు విశ్వాసం పోయింది. తాము శాంతి కోరుతున్నామని భారత్ చెబుతున్నది. ఈ మాటను మేము నమ్మడంలేదు. మేము మాత్రము భారత్‌లో మైత్రి సంబంధాలే కోరుతున్నాము.

భారత్, వాక్ చర్చలు వాయిదాపడే సూచన

ఇస్లామాబాద్, మే 21 : ఈనెలలో ఇక్కడ భారత్, పాక్ ప్రతినిధులమధ్య జరుగవలసిన చర్చలు వాయిదా పడవచ్చునని, సిమ్లా లాన్‌లో జరుగవచ్చునని పాక్ అధికార వర్గాలవారు నేడు తెలియజేశారు.

భుటో ధాకా ప్రయాణం

భుట్టో ధాకా ప్రయాణం కూడా జూన్ జులై నెలలో జరుగకపోవచ్చునని ప్రభుత్వ వర్గాలవారు చెప్పారు.

ప్రయాణం తేదీలు ఇంకా నిర్ణయం కాలేదని ఈ విషయమై బంగ్లాదేశ్‌తో సంప్రతింపులు జరుగుతున్నవని వారు తెలియజేశారు.

భుట్టో ప్రకటన: భారత్ పరిశీలన

న్యూఢిల్లీ, మే 21 : భారత్ అణుశక్తి పరీక్షపై పాక్ ప్రధాని భుట్టో ఈ నెల 19వ తేదీన చేసిన ప్రకటన గురించి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారు.

భుట్టో ప్రకటనపై ఢిల్లీలో అధికార వర్గాలవారు ఇంత వరకు ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు.

భుట్టో ప్రకటన వల్ల భారత్, పాక్ ప్రతినిధులు త్వరలో జరుపవున్న సమావేశానికి అవరోధం ఉండక పోవచ్చునని ఇక్కడి దౌత్య వర్గాలవారు భావిస్తున్నారు.

ముస్లిం లీగ్ అధ్యక్షుని హర్షం

కొచ్చిన్, మే 21 : భారత్ జరిపిన అణుశక్తి ప్రయోగం అద్భుత విజయమని భారత ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సయిట్ ఎం. పి హర్షం తెలిపారు.

"ఇది మనదేశపు ప్రతిష్ఠను ఇనుమడింపచేసింది. ముఖ్యంగా ఇది పూర్తిగా ఘన మారు వంతులు భారతీయులు సాధించిన విజయం" అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవంతంగా ఈ ప్రయోగం నిర్వహించిన అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ సేథ్నాను, సూచార శాస్త్రజ్ఞులను ఆయన అభినందించారు.

బొంబాయి, మే 21 : భారత్ జరిపిన మొదటి అణుశక్తి ప్రయోగం విజయవంతం కావడంవల్ల భాభా అణుశక్తి పరిశోధన కేంద్రం శాస్త్రజ్ఞులు హర్షం తెలిపారు.

భారత్ రష్యా వాణిజ్యంలో 30 శాతం పెరుగుదల

మాస్కో, మే 21: 1974 సంవత్సరములో భారత్— సోవియట్ వాణిజ్యం గత ఏడాదికంటే 30శాతం అధికంగా వుంటుంది.

గత ఏడాది ఉభయ దేశాల మధ్య వాణిజ్యం 500 కోట్ల రూపాయలు కాగా ఈ ఏడాది 650 కోట్ల రూపాయలకు పెరగగలదని భావించబడుతున్నది.

భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. గిల్ నాయకత్వాన గల భారతీయ అధికార వాణిజ్య ప్రతినిధి వర్గం ఈ వారంలో ఇక్కడ సోవియట్ అధికారులతో ఈ ఏడాది వాణిజ్య ప్రణాళిక అంచనాలను గురించి మదింపు జరిపింది.

ఒక్క న్యూస్‌ప్రింట్ తప్పించి మిగతా వస్తువుల సరఫరా పై చాలా వరకు ఉభయ పక్షాల మధ్య కాంట్రాక్టు పూర్తి అయింది. 45 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ సరఫరా విషయమై ఇంకా కంట్రాక్టు కుదరలేదు.

రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులతీరు: మంత్రి రాజారావ్ వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు మే 21 : శ్రీశైలం ప్రాజెక్టుపని రెట్టు తగాదాల్ల కొద్దిరోజులు మందంగా నడిచినా ఇప్పుడది సర్దుబాటై యథాప్రకారం నడిచిపోతోందని విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ టి. రాజారావ్ భవ్యశ్రీ హిమాయత్ నగర్‌లోని తమ బసలో పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ఎగువ సీలేరు ప్రాజెక్టులో రు9కోట్లతో మరి రెండు ఉత్పత్తి యంత్రాలు నెలకొల్పడానికి భారీ విద్యుత్ యంత్ర ఉత్పత్తి కర్మాగారానికి రు 85 లక్షలు ముందు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధపడినదని కూడా మంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్‌వద్ద విద్యుత్ ఉత్పత్తి 160 మెగావాట్లనుండి చేయ్యడానికి యంత్రాలు నెలకొల్పే సందర్భంలో మొత్తం రు. 14 కోట్లు ఖర్చుఅయ్యే ప్రాజెక్టు నిర్మాణంలో ఈ ఏడాది రు. 50 లక్షలు మంజూరైనవన్నారు.

కొత్తగూడెంలో విద్యుదుత్పత్తి రెండవ దశలో110 మెగావాట్ల యంత్రం పని చేయనారంభించినదనీ అది కొంచెం శక్తి పుంజుకొన్నాకఅధికారికంగా ప్రారంభోత్సవంజరుగుతుందని మంత్రి చెప్పారు. వచ్చే ఆగస్టుకు కొత్తగూడెంలోనే మరో యంత్రం కూడా పని చేయగల దన్నారు.

రాష్ట్రంలో 939 మంది అరెస్టు

హైదరాబాదు, మే 21 : దక్షిణ మధ్య రైల్వేలో ప్యాసింజరు, గూడ్సురైళ్ల రాకపోకలు సమ్మె పూర్వపు పరిస్థితికి దాదాపు చేరుకున్నవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

రాష్ట్రంలో ఇంతవరకు 939 మందిని అరెస్టు చేశారు.



కొత్తగూడెం, విశాఖలలో ఎరువులఫ్యాక్టరీలు: కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

న్యూఢిల్లీ, మే 21 : ఐదవ ప్రణాళికా కాలంలో ప్రభుత్వ రంగంలో కొత్తగూడెం వద్ద బొగ్గు ప్రాతిపదికగా పనిచేసే రసాయనిక ఎరువుల కర్మాగారాన్ని, విశాఖపట్టణం వద్ద పాస్ఫాటిక్ ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించింది.

ఎరువుల ఉత్పత్తికి అదనంగా ఖర్చుబడిన టైపెన్సులను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ దేశంలో మరో రాష్ట్రానికి లేనంత ఎరువుల కొరత ఆంధ్రప్రదేశ్‌కు కలదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిన ఒక వినతి పత్రంలో పేర్కొన్నది. రాష్ట్రానికి ప్రస్తుతం మూడు లక్షల టన్నుల నత్రజని ఎరువులు, లక్ష టన్నుల పాస్ఫేట్ ఎరువుల అవసరం కాగా, 65 వేల టన్నుల నత్రజని ఎరువులు 75 వేల టన్నుల పాస్ఫేట్ ఎరువులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. ఐదవ ప్రణాళికాంతానికి 4.75 లక్షల టన్నుల నత్రజని ఎరువులు 2.21 లక్షల టన్నుల పాస్ఫేట్ ఎరువులు కావలసి వస్తాయని ఇందుకుగాను 3.39 లక్షల టన్నుల నత్రజని ఎరువులు 1.08 లక్షల టన్నుల పాస్ఫేట్ ఎరువులు ఉత్పత్తి కాగలవని అంచనా.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయంమీద ఆధారపడివున్నది. రాష్ట్రంలో సమర్థులైన రైతులు ఉన్నారు. ఎరువుల కొరత అభివృద్ధి సాధనకు తీవ్రమైన అవరోధంగాఉన్నది. అందువల్ల ప్రస్తుత అవసరాలు సమీప భవిష్యత్తులో ఏర్పడే అవసరాలకు తగ్గట్టుగా కొత్తగా రసాయనిక ఎరువుల కర్మాగారాలను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనాఉన్నది. రాష్ట్రంలో రసాయనిక ఎరువులకు మంచి మార్కెట్ ఉండటమేకాక, బొగ్గు పుష్కలంగా లభ్యమయ్యే సదుపాయాలు ఉన్నాయి. ప్రభుత్వ రంగంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ బొగ్గుగనుల త్రవ్వకాన్ని నిర్వహిస్తున్నది.

భారత రసాయనిక ఎరువులసంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి, కొత్తగూడెంలో రసాయనిక ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేసే విషయమై సాధ్యసాధ్యాలను పరిశీలిస్తున్నది. రాష్ట్రప్రభుత్వం గత సంవత్సరం అక్టోబరు మాసంలోనే ఆ సంస్థకు కావలసిన సమాచారం అందజేసింది. కర్మాగారం పని చేసే సంతకాలం సింగరేణిబొగ్గుగనుల కంపెనీ దానికి తగినంత బొగ్గు లభించ చేయగలుగుతుంది. వెనుకబడి వున్న తెలంగాణాలో ఖమ్మం జిల్లాను కేంద్రప్రభుత్వము, ప్రణాళిక సంఘము వెనుకబడిన జిల్లాగా గుర్తించి ఉండటమేకాక, అది నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతానికి దగ్గరగా ఉన్నది. వాస్తవానికి ఈ జిల్లాలో కొంతభాగం నాగార్జునసాగర్ క్రింద సాగు అవుతున్నది కూడాను. ఈ అన్ని విషయాలు దృష్ట్యా కేంద్రప్రభుత్వం ఇంటనే కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పాలి.

ఐదవ ప్రణాళికాకాలంలో ప్రభుత్వ రంగంలో కొత్తగా ఎరువుల కర్మాగారాలు నెలకొల్పేందుకు ఎన్నికచేయబడిన ఇదుచోట్లు కాక, మరికొన్ని చోట్ల కూడా పాస్ఫాటికు ఎరువుల ఉత్పత్తి సదుపాయాలను వృద్ధిపరచే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నందున అలాంటి కర్మాగారం ఏర్పాటుకు విశాఖపట్టణం ఎంతైనా అనుకూలంగా ఉంటుంది. పోర్టు హార్బర్ విస్తరణ వల్లను, రైలు, రోడ్డు సదుపాయాలు ఉండటం వల్లను విశాఖపట్టణం కర్మాగారం గోదావరి, కృష్ణా జిల్లాల అవసరాలనేకాక, నిజాం జిల్లాలోనూ, ప్రక్కన శ్రీకాకుళం జిల్లాలోనూ ఉన్న వెనుకబడిన ప్రాంతాల అవసరాలను కూడా తీర్చగలుగుతుంది.

కొచ్చిన్ నూనెశుద్ధి కర్మాగారంపై రైల్వే సమ్మె ప్రభావం

కొచ్చిను, మే 21 : నూనెనిల్వచేయడానికి తగిన ఖాళీ లేనందున కొచ్చిను నూనెశుద్ధికర్మాగారంలో శనివారం రాత్రి నుంచి పని నిలుపుదల చేయబడింది. దీని ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ రైల్వేవ్యాగనుల రవాణా తగ్గినందున తమ ట్యాంకులన్నీ నూనెతో నిండి వున్నాయన్నారు. అయినప్పటికి కొచ్చిను రేవులోవున్న ట్యాంకర్ల నుంచి ముడిచమురును తాము తీసుకుంటూ వున్నామని కూడాఆయన వివరించారు.

దక్షిణ రైల్వే ప్రకటన

మద్రాసు, మే 21 : దక్షిణరైల్వేవారు కొచ్చిను నూనెశుద్ధికర్మాగారం నుంచి పెట్రోలియం ఉత్పత్తులరవాణాకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్టు రైల్వేఅధికారులు ఇక్కడ ప్రకటించారు.

అసాధారణ పరిస్థితులలో కూడా బ్రాడ్ గేజిపై సగటున రోజూ 100 వ్యాగనులు రవాణా కావలసివుండగా 109 ట్యాంకు వ్యాగనులను రవాణాచేసినట్టు ఉదాహరించారు.

సాగర్, కె. సి. కాల్వల ఆయకట్టుల పునఃస్థిరీకరణ పరిశీలనకు త్వరలో సంఘం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, మే 21 : ఎ. పి. ఎస్. సి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆయకట్టుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా లభ్యమయ్యే నీటి పరిమాణానికి లోబడి, నాగార్జునసాగర్ క్రింద, కె. సి. కాల్వ క్రింద ఆయకట్టును తిరిగి స్థిరీకరించడానికి గల అవకాశాలను పరిశీలించడానికి త్వరలోనే ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించనున్నట్టు ముఖ్యమంత్రి తనకు తెలియజేశారన్నారు. ఆయకట్టుదారుల సమస్యల గురించి శ్రీ కోటయ్య ముఖ్యమంత్రితో కలుసుకొని మాట్లాడారు.

ప్రస్తుత ఆయకట్టు స్థిరీకరణలో గల లోపాలను నివారించడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ఇటీవల సరసరావు పేటలో జరిగిన సాగర్ ఆయకట్టుదారుల మహాసభ కోరినప్పుడు సంగతి పాటకులకు విదితమే.

పరంగల్, గుంటూరు ప్రాంతాలలో విద్యావసరాలను తీర్చడానికి వరంగల్‌లోను గుంటూరులోను విశ్వవిద్యాలయాలను నెలకొల్పడంపట్ల ముఖ్యమంత్రి తన ఆత్రుతను వెలిబుచ్చారని శ్రీ కోటయ్య అన్నారు.

తిమ్మనముద్రానికి చెందిన గోరంట్ల వెంకన్న ట్రస్టువారు తమ ఆదీనంలో ఉన్న 200 ఎకరాల మాగాణి భూమి, నిధులను, అప్పగించినట్లయితే గుంటూరులో విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పే సంగతి గురించి ప్రభుత్వం ఆస్కుకుండా పరిశీలిస్తుందని, ట్రస్టు కోరిన విధంగా సంస్కృత పీఠం కూడా నెలకొల్పడం జరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు శ్రీ కోటయ్య వివరించారు.

పామ్నూరులో కొత్త ప్రయివేట్ కళాశాల ఏర్పాటుకు అనుమతించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదని కూడా ముఖ్యమంత్రి చెప్పారని ఆయన అన్నారు.

నేటి నుంచి సర్కార్ ఎక్స్‌ప్రెస్

విజయవాడ, మే 21: సర్కార్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలు నేటినుంచి ప్రారంభమవుతాయని తెలుస్తున్నది. దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజనులో 87.6 శాతం సిబ్బంది హాజరవుతున్నారు. రాజమండ్రి నుండి ఒక మామిడి పండ్ల స్పెషల్ బయలుదేరనున్నది. మరి నలుగురు పనివారిని బర్తరఫ్ చేశారు. డివిజనులో మొత్తం బర్తరఫ్ అయిన పనివారు 57 మంది.

దక్షిణమధ్య రైల్వేలో మామూలు పరిస్థితి

హైదరాబాద్, మే 21: దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణికుల రైలుబండ్ల రాకపోకలు, - గూడ్సు రైలుబండ్ల రాకపోకలు సమ్మెకు ముందు స్థాయికి వచ్చాయని ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు. 1477 మామిడికాయల వ్యాగనులు యితర రాష్ట్రాలకు రవాణా చేశారు. సమ్మె ప్రారంభమయిన తరువాత అరెస్టు అయినవారి మొత్తము సంఖ్య 939.

రైల్వే సిబ్బంది నాయకుల సమావేశం: వీలు కల్పించాలని డాంగే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 21 : రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం సభ్యులుగల్గిన, వెలుపలగాని సమావేశం రాజధానికి ప్రభుత్వం అనుమతించాలని ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే నేడొక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1. రైల్వే సమ్మె విరమణ, 2. జైలులో వెట్టిన లేదా బర్తరఫ్ చేయబడిన ఉద్యోగుల విడుదల, తిరిగి ఉద్యోగాలలో నియామకం, 3. సంప్రతింపుల పునరుద్ధరణ అనే మూడు ప్రధాన సమస్యలపై చర్చించి ఏదో నిర్ణయానికి రావడానికి సమన్వయ సంఘం సభ్యుల సమావేశం అవసరమని ఆయన అన్నారు.

ఇలా కాకుండా పరిష్కారంకోసం ఏ పక్ష కాన్ని రూపొందించినా అది విపరీతమవుతుందని డాంగే పేర్కొన్నారు.

సమ్మె ప్రారంభమై నేటికి 14 రోజులైంది.

ప్రతిష్టంభన తొలగింపుకు కొన్ని సూచనలుచేస్తూ తాను చేసిన ప్రదానికి ఒక లేఖ వ్రాశానని డాంగే చెప్పారు.

సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమయే నేడు ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకుని చర్చలు జరిపారు.

2 వేల మంది విద్యుత్ ఇంజనీర్ల ఆందోళన

రాజమండ్రి, మే 21 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిసంస్థలోని 2వేల మంది ఇంజనీర్లు నిబంధనల ప్రకారం పని ఆందోళన ప్రారంభించి నేటికి మూడవరోజు అయింది.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఇంజనీర్ల సంఘం నిర్వాహక కార్యదర్శి శ్రీ వి. రాజకోటేశ్వరరావు నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ నిడివి జనవరిలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రితోను, విద్యుచ్ఛక్తి సంస్థ అధిపతులతోను సుదీర్ఘమయిన చర్చలు జరిపినప్పుడ అనుకూలమయిన నిర్ణయం తీసుకోగలమని వాగ్దానాలు వచ్చాయన్నారు. ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి పలుసార్లు తెచ్చామని, అయితే దురదృష్టవశాత్తు అధికారులనుంచి ఎలాంటి సమాధానం రాలేదని, వాగ్దానాలు కూడా నిలబెట్టు కొబడలేదని ఆయనఅన్నారు. దీనితో విద్యుత్ ఇంజనీర్ల నిబంధనలప్రకారం పని ఆందోళనను ప్రారంభించవలసివచ్చిందన్నారు. ఈ చివరి నిముషంలోనయినా అధికారులు నిర్మాణాత్మకమయిన చర్యలు తీసుకోవట్లయితే పరిస్థితి విషమించే అవకాశాలు వున్నాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థలో ఇంజనీర్లకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యుత్ ఇంజనీర్ల వేతన వ్యవస్థను క్రమబద్ధం చేయడానికి వేతన సంఘాన్ని నియమించాలని, పిష్టు అలవెన్సు మొదలయిన వాటిని ఇవ్వాలని తాము కోరుతున్నామన్నారు. స్వ.వి.

మిత్రులారా,
విజ్ఞప్తి
రానున్న ఎన్నికల సందర్భంలో నిరాకీలేఖ వ్రాయుచున్నందుకు నన్ను క్షమించాలి. నేను స్వయంగా నియోజకవర్గంలో పర్యటించే మహాదవకాశం త్వరలో లభించనందున నా ఆకాంక్ష.
కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో కూడిన దక్షిణ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసన సందర్శనకు నేను పోటీచేస్తున్న విషయం మీ దృష్టికి ఇంతకు పూర్వమే వచ్చి ఉంటుందని భావిస్తున్నాను.
కడచిన రెండు దశాబ్దాల ప్రజా జీవితంలో రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో ప్రభుత్వోద్యోగులలో కొన్ని వర్గాలకు వారివారిసంఘాలకు సారథ్యంవహించడంద్వారా సేవచేసే అవకాశం నాకు లభించింది. అంతేకాదు వారధి, జ్యోతి వారపత్రికలనడిపటంద్వారా బహుళప్రజానీకం దైనందిన సమస్యలపై సప్రగతిశీల దృక్పథంతో కృషిసల్పే నిదర్శనాలకూడా జరిపింది.
సాంఘిక సేవారథంలో అగ్రగామిగా ఉంటూ సమాజ సర్వతోముఖాభివృద్ధి సమగ్ర వికాసానికి దోహదం చేసే కార్యక్రమాలను నిర్వహించాను.
శాసనమండలి సభ్యత్వానికి నేను ఇప్పుడు మీ లోద్వార

ఇంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ శు. పాడ్యమి: 1974 వ సం. మె 22 బుధవారం బుధ: శుద్ధ పాడ్యమి: రా. 11.35, కృత్తిక: ఉ. 7.17, రోహిణి: తె. 5.31, వర్జ్యం: రా. 10.07 మొదలు 11.36 వరకు.

1974 వ సం. మే 23 గురువారం గురు: శు. విదియ: రా. 8.51, మృగశిర: రా. 3.32, వర్జ్యం: సా. 10.39 మొదలు 12.07 వరకు.

— శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒకుశేయవి యొవరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
వొందులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవధులు కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ శు. పాడ్యమి: బుధవారం

కల్తీసారాయి ప్రమాదాలు

—:o:—

మద్యపాన నిషేధాన్ని తొలగించిన తరువాత కల్తీసారాయి తాగటం తగ్గిపోదని పెదవడ్లపూడిలో జరిగిన విషాద సంఘటన మరొకసారి గుర్తు చేస్తోంది. ఇంతకిముందు సూర్యాపేటలో ఎందరో కల్తీసారాయి తాగి మరణించారు. సూర్యాపేట సంఘటనకిపూర్వంజగ్గయ్యపేటలో ఇటువంటిదే ఒకటి జరిగింది. ఈ మూడు పక్క పక్క జిల్లాలలో జరగటం గమనించతగిన విషయం. మద్యపాన నిషేధం వలన ప్రభుత్వానికి ఆదాయంతగ్గుతోందని వాదించే వారు నిషేధాన్ని అమలు పర్చటం లేదక కాదంటారు. నిషేధాన్ని అమలుపరచటం కోసం అయ్యేఖర్చు మరీ అధికంగా ఉంటుందని కూడా వారంటారు. ఈ విధంగా వాదించే వారు కొందరు అక్రమంగా తయారయ్యే సారాయి ఉత్పత్తి పదార్థపాన నిషేధం తొలగిస్తే నిలిచిపోతుందని, కల్తీసారాయి ప్రమాదం తగ్గుతుందనీ వాదిస్తారు. వారి వాదన సరయినది కాదని పెదవడ్లపూడి సంఘటన తెలుపుతోంది. సారాయి వంటి పదార్థాలమీద ప్రభుత్వం సుంకాలు విధించటానికి ప్రయత్నించటంలో ఆశ్చర్యం లేదు. మత్తు, నిషా కలిగించే వాటన్నిటి మీద అన్ని ప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకోవాలనిప్రయత్నిస్తూనేఉంటాయి. సారాయి కల పానీయాల వాడకం ఎక్కువఅయిపోతుందనిపించినప్పుడు కూడా అధికారులు వాటిమీద సుంకాలు పెంచుతూ ఉంటారు. సుంకాలు పెరిగితే అక్రమంగా జరిగే ఉత్పత్తి కూడా పెరుగుతూ ఉంటుంది. ఇటువంటి సారాయిలో కల్తీ అధికంగా జరుగుతూ ఉంటుందనిపిస్తుంది. సారాయి వాడకాన్ని తగ్గించటానికి దండన విధించే పద్ధతులకన్న ప్రచారమే ఎక్కువ ఉపయోగపడుతుందన వచ్చు. మహాత్మాగాంధిగారి కాలంలో జరిగినంత కాకపోయినా కొంతవరకయినా మద్యపానానికి వ్యతిరేకంగా ప్రచారం జరగాలి. ఈ విషయంలో పెద్ద పదవులలో ఉన్నవారే ఇతరులకి మార్గదర్శకులు కావాలి. ఇదంతా ఎలాగ ఉన్నప్పటికీ పోలీసు, ఇతర అధికారులు మరింత అప్రమత్తతతో వ్యవహరించాలి. పెదవడ్లపూడి సంఘటనవలన నష్టపోయిన వారందరికీ ఇతరుల హృదయపూర్వకమయిన సానుభూతి ఉంటుంది.

లెవీ ఎగవేత: మిల్లర్ అరెస్టు

హైదరాబాద్ మే 21 : నిజామ్ విభాగం సిబ్బంది ఈ నెల 14 వ తేదీన తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురంలోని చంద్రశేఖర రైసుమిల్లును తనిఖీచేసి జిల్లాకలక్టరు నిర్ణయించిన లెవీని ఎగవేసినందుకు మిల్లు యజమాని సి. కామేశ్వరరావును అరెస్టు చేశారు. 32 వేల రూపాయల విలువయిన 116 క్వింటాళ్ల ధాన్యం, 105 క్వింటాళ్ల బియ్యం, రెండు క్వింటాళ్ల మాకలను స్వాధీనం చేసుకొని రామచంద్రపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

నెల్లూరుజిల్లా కోవూరులోని శ్రీ వెంకటసుబాషిణి బియ్యం మిల్లుకు సంబంధించిన విల్లరు టోకు వర్తకుల నిల్వలను నిజామ్ విభాగం సిబ్బంది తనిఖీచేసి 1.03 లక్షల రూపాయల విలువయిన 323 బస్తాల బియ్యం, 122 బస్తాల మాకలు, 1206 బస్తాల ధాన్యం స్వాధీనం చేసుకొని డి. వెంకటేశ్వర్లు, ఎస్. వీరరాఘవయ్య, డి. వెంకటసుబ్బయ్య, సి. హెచ్. రాధాకృష్ణయ్యలను అరెస్టుచేశారు.

హైదరాబాద్ జేగంబజార్‌లోని ఇండో ట్రేడింగ్‌కంపెనీపై నిజామ్ విభాగంవారు వలవన్ని తుషార్ వనస్పతి బ్లాక్‌మార్కెట్‌లో విక్రయిస్తున్నందుకు సంస్థ యజమాని అబ్దుల్ సత్తార్‌ను అరెస్టుచేశారు. 12 వేల రూపాయల విలువయిన వనస్పతిని స్వాధీనం చేసుకున్నారు.

—:o:—

ఒకని దుర్మరణం

విజయనగరం, మే 21 : మొన్న రాత్రి ఇక్కడ భారీ వర్షం కురిసింది. మెయిన్ గారి పీలింగ్ కరెంటుతగి లెగి పీలవడంలో మోహాదా నరసింహులు అనే మునిసిపల్ ఉద్యోగి దుర్మరణం పాలయ్యాడు. నరసింహులు సైకిలు మీద వెడుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. అతడి మృతదేహాన్ని నిన్న బంధువులకు అప్పగించారు.

శ్రీ జయప్రకాశ్

పాట్నా, మే 21 : సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ, పెల్లారు ఆసుపత్రి నుంచి విడుదలై జూన్ 2న ఇక్కడికి వచ్చి జూన్ 5న బీహారు గవర్నరు పద్మజా వెల్లే పెద్దపూరేగింపునకు నాయకత్వం వహించగలరని ప్రకటన జరిగింది.

మంత్రి శ్రీ భాట్టం

హైదరాబాద్, మే 21: సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈ నెల 27 వ ఢిల్లీ వెడతారు. 30 వ తేదీకి అక్కడనుంచి తిరిగి వస్తారు.

అణుశక్తి పరీక్ష: ఢిల్లాన్ సమర్థన

ఆక్లండ్, న్యూజిలాండ్, మే 21 : తమ దేశం అణుశక్తి పరీక్షలు జరుపటాన్ని భారత్ లోక్‌సభ సభాపతి శ్రీ జి. ఎస్. ఢిల్లాన్‌గట్టిగా సమర్థిస్తూ, తమ పొరుగున గల చైనాకు అణ్వస్త్రాలు కలవని చెప్పారు.

కామన్వెల్త్ పార్లమెంటరీ యూనియన్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లాన్ ఇక్కడకు వచ్చారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకునేందుకు మేము పరీక్షలు జరిపితే విమర్శిస్తున్నారని కాని ప్రతివారు అణ్వస్త్ర పరీక్షలు జరుపుతున్నారని ఆయన చెప్పారు.

ఆలమూరులో సాహితీ సదస్సు

ఆలమూరు, మే 21 : చింతలూరు వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం యజమాని శ్రీ ద్విభాష్యం వెంకట సూర్యనారాయణమూర్తి ఇటీవల ఇక్కడ లక్ష్మీస్థిరస్వంతరి కల్యాణ సాహితీ సదస్సులు ఏర్పాటు చేశారు. సదస్సులో శ్రీయుతులు జమ్మలమడక మాధవ రామశర్మ, పెంపరాల సూర్యనారాయణశాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, కరుణశ్రీ, దువ్వూరి నారాయణశాస్త్రి, దేవర ఉమామహేశ్వరశాస్త్రి, పోలేటి సుబ్బరాయశాస్త్రి, ద్వివేది సత్యనారాయణమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు. సదస్సు శ్రీ సూర్యనారాయణమూర్తి మాతృశ్రీ పర్యాలతోసు, మాటపర్తి తోసు సత్కరించారు. మరునాడు వేదపండితులను ఆయన సత్కరించారు. శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ బృందం 'ఉషాపరిణయం' నృత్యనాటికను ప్రదర్శించారు.

శ్రీ సూర్యనారాయణ తమ కుమారుడు చి. వేంకటేశ్వర ధన్వంతరికి, శ్రీ నరసింహదేవర జనార్దన శాస్త్రి మనుమరాలు చి. సౌ. లక్ష్మితో వివాహం సందర్భంగా ఈ సాహితీ సదస్సులు ఏర్పాటు చేశారు.

మాడూరిసమస్య

కుమార్‌పల్లి సమస్య

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

వాడ కుమార్ పల్లి హన్మకొండ బస్టాండుకి కొంత దూరంలో ఉంది మా వూరికి పాయిఖానాలేకజనం ఇబ్బంది పడుతున్నారు.

జంగ అశోక్ కుమార్, ఇం. నెం.3—7—32, కుమార్ పల్లి, హన్మకొండ, పోస్టు, వరంగల్ జిల్లా.

వికలాంగులకు ఆశాజనకమైన భవిష్యత్తు

కార్మికవర్గాలకు అనేక విధాలుగా సాంఘిక భద్రతాసౌకర్యాలున్నాయనే విషయం అందరికీ తెలిసినదే. సమాజంలో కొంతవరకు దురదృష్టవంతులుగా వున్న సభ్యులు అంటే వికలాంగులు, పదోన్నతులకు కూడా తగిన విధంగా సూచింపబడడానికి ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛందసేవా సంస్థలు ప్రత్యేక పునరావాస పథకాలు రూపొందించి వాటిని అమలు జరుపుతున్నాయి.

మన దేశంలో ముఖ్యంగా స్వాతంత్ర్యం తరువాత, రెడ్‌క్రాస్ సొసైటీ, మొదలయిన సంస్థలు కొన్ని వికలాంగుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా కొన్ని సంక్షేమ పథకాలను ఆచరణలో పెట్టడంలో ప్రముఖ పాత్ర వహించాయి. ఈ సంస్థలు కాక దయార్ద్రహృదయులు కొందరు వ్యక్తిగతంగా కూడా ముందుకువచ్చి వికలాంగుల శ్రేయస్సుకోసం పాటుపడుతున్నారు.

1950 లో అమల్లోకి వచ్చిన మన రాజ్యాంగం ధ్యేయం శ్రేయోరాజ్యస్థాపన. ఆ తరువాత వచ్చిన ప్రణాళికాయుగం సాంఘిక సంక్షేమ పథకాలు సమాజోత్సాహం కల్పించింది. ఈ పథకాల అమలులో రాష్ట్రాల భాగస్వామ్యం అత్యంతకీలకమైనది.

* * *

ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంవత్సరాలుగా సాంఘిక సేవాసంస్థలు ప్రశంసనీయంగా కృషి చేస్తున్నాయి.

జిల్లా స్థాయిలో భీమవరంలో అంధుల మనోన్నతి పాఠశాల, విశాఖపట్నంలో వికలాంగులైన పిల్లలకొరకు రాణిచంద్రమణి దేవి శిశువుల చికిత్సాలయం, పునరావాస కేంద్రం, గుంటూరులో బాపూజీ అంధుల మనోన్నతి పాఠశాల, వికలాంగుల శ్రేయస్సుకొరకు గణనీయమైన కృషి చేస్తున్నాయి.

ఉపాధికల్పన

వికలాంగులను ఉపయోగకారులైన పౌరులుగా పరిగణించడానికి సమాజం చిరకాలం నుంచి వెనుకాడటంచేత ఉపాధికల్పన సమస్యగా ఉంటోంది. ఈ సమస్యను అధిగమించడానికి 1956—57 సంవత్సరంలో కొంత కృషి జరుగుతూ జరిగింది. అప్పుడు అంధులకు ఉద్యోగావకాశాలను ప్రోత్సహించే సంకల్పంలో, కేంద్రప్రభుత్వ విద్యాసంస్థలకు ఒక చర్చా గోష్ఠిని ఏర్పాటు చేసింది. అంతర్జాతీయ కార్మిక సంస్థవారు, వికలాంగుల ఉద్యోగావకాశాలను అభివృద్ధిపరిచడానికి సలహా ఇచ్చే నిమిత్తం ఒక నిపుణుని పంపారు.

ఆయన సలహా ప్రకారం భారతదేశంలో వికలాంగుల కొరకు ప్రత్యేక ఉపాధికల్పన కార్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి. హైదరాబాదులో ప్రత్యేక ఉపాధికల్పన కార్యాలయాన్ని 1962 సెప్టెంబరులో స్థాపించడం జరిగింది.

ప్రజాభిప్రాయం

1969 నుంచి 1974 దాకా మొత్తం 1483 మందికి ఉద్యోగాలు లభించాయి. ఒక్క రాష్ట్రప్రభుత్వంలోనే 812 మందికి ఉపాధి సౌకర్యం లభించింది. వికలాంగులకు విస్తృతంగా వుద్యోగవకాశాలు లభించడానికి వీలుగా ప్రజాభిప్రాయం సుముఖంగా రూపొందుతున్నదనడానికి యిది ఒక తార్కాణం.

* * *

వికలాంగులకై ప్రత్యేక ఉపాధికల్పనా కేంద్రాలను ఏర్పాటు చేయడమేగాక పరిగణించి రెండు వృత్తి శిక్షణ పునరావాస కేంద్రాలను కూడా నెలకొల్పడం జరిగింది. ఒకటి హైదరాబాదులోను, రెండవది బొంబాయిలోనూ వుంది.

రాష్ట్రప్రభుత్వ రాయితీలు

రాష్ట్ర ప్రభుత్వం ఆయాశాఖలలో వికలాంగులకు ఉద్యోగాలు ఏర్పాటు చేయబడ్డాయి. హైదరాబాదులో ప్రత్యేక ఉపాధికల్పన కార్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి. హైదరాబాదులో ప్రత్యేక ఉపాధికల్పన కార్యాలయాన్ని 1962 సెప్టెంబరులో స్థాపించడం జరిగింది.

ప్రజాభిప్రాయం

1969 నుంచి 1974 దాకా మొత్తం 1483 మందికి ఉద్యోగాలు లభించాయి. ఒక్క రాష్ట్రప్రభుత్వంలోనే 812 మందికి ఉపాధి సౌకర్యం లభించింది. వికలాంగులకు విస్తృతంగా వుద్యోగవకాశాలు లభించడానికి వీలుగా ప్రజాభిప్రాయం సుముఖంగా రూపొందుతున్నదనడానికి యిది ఒక తార్కాణం.

* * *

వికలాంగులకై ప్రత్యేక ఉపాధికల్పనా కేంద్రాలను ఏర్పాటు చేయడమేగాక పరిగణించి రెండు వృత్తి శిక్షణ పునరావాస కేంద్రాలను కూడా నెలకొల్పడం జరిగింది. ఒకటి హైదరాబాదులోను, రెండవది బొంబాయిలోనూ వుంది.

రాష్ట్రప్రభుత్వ రాయితీలు

రాష్ట్ర ప్రభుత్వం ఆయాశాఖలలో వికలాంగుల నిమిత్తం 3 శాతం పోస్టులను ప్రత్యేకించింది. గరిష్ఠవయోపరిమితి సాధారణంగా 10 సంవత్సరాలు వయోపరిమితిని వికలాంగుల విషయంలో పొడిగించడం జరిగింది. రాష్ట్ర పబ్లిక్‌సర్వీస్‌కమిషన్ ఆయా దరఖాస్తులకై సమీక్ష చేసి వీలయిన వికలాంగులు చెల్లింపచక్కపరచింది.

హైదరాబాద్‌లోని పదోజాబు అంధుల శిక్షణాకేంద్రం వారు జారీ చేసే సర్టిఫికేట్లను మనరాష్ట్రంలోని ప్రభుత్వ రంగంలోనూ, ప్రయివేటు రంగంలోనూ గల పరిశ్రమలూ, కార్యాలయాలలో గుర్తిస్తారు. వికలాంగుల ప్రత్యేక ఉపాధి కల్పనాకేంద్రాలకు వెళ్లడానికీ, అక్కడనుంచి రావడానికీ అదేవిధంగా ఇంటర్వ్యూలకు హాజరు కావడానికి అక్కడనుంచి తిరిగిరావడానికీ వికలాంగులకు ఉచితప్రయాణపు సౌకర్యాన్ని రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ కల్పిస్తోంది.

వృద్ధులకు ఆశ్రయ గృహాలు

మామూలు సాంఘికసేవా కార్యక్రమాల క్రింద సాంఘిక సంక్షేమశాఖ వృద్ధులకు, వికలాంగులకు సంబంధించిన రెండు ఆశ్రయ గృహాలను యాశాఖ నిర్వహిస్తోంది. ఒకటి హైదరాబాదులోను, మరొకటి విజయవాడలోనూ వున్నాయి.

ధనికవర్గ మహిళలు అనాథశరణాలయాలు—హైదరాబాదు, పరంగల్లు రాజధానులలో—నిర్వహింపబడుతున్నాయి. వికలాంగులైన ముసలి నిరాశ్రయులకు వృద్ధాప్యపు పింఛనులను యిచ్చే పథకాన్ని ఆయా జిల్లా కలెక్టర్లు, యిప్పుడు అమలు పరుస్తున్నారు.

ముందు ముందు యీ రంగంలో మరింత ఎక్కువ బాధ్యతనుహిందువలసి సలహాసరం రాష్ట్రాలకు వున్నది. వికలాంగులను ప్రయోజనకర పైన పౌరులుగా రూపొందించేందుకు బడుల సంచార్య ప్రణాళిక సూతన మార్గాలను కల్పిస్తున్నది. అందుకే వారి భవిష్యత్తు ఆశాజనకంగా వుండగలదని నిస్సంశయంగా చెప్పవచ్చు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి
సాంఘిక సంక్షేమ శాఖామంత్రి

ఆచూకీ తీయడంలో అధికారుల అవస్థలు

ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి

మంగళగిరి, మే 21: మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి అంతా మొన్నటినుంచి మంచి హడావుడిగా ఉన్నది. కత్తి సారా త్రాగి అస్వస్థులయినవారిలోను, వారిని చూడడానికి వచ్చి పోయే బంధుమిత్రులలోను, సారా త్రాగి అనుమానంగా పరీక్ష చేయించుకోడానికి వచ్చే వారితోను ఆసుపత్రి నిండిపోయింది. ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ టి. వీరయ్య, ఆయన భార్య, సహ వైద్యురాలు అయిన శ్రీమతి టి. ఇందిరాదేవి, ఆసుపత్రిలోని యితర సిబ్బంది నిద్రాహారాలు లేకుండా, నిరామం లేకుండా మొన్న ఉదయం నుంచీ వచ్చిన రోగిని వచ్చినట్లుగా పరీక్ష చేసి, అంతగా ప్రమాదం లేకపోతే ఇక్కడే చికిత్స చేసి అవసరమయితే ఇన్ పేషెంట్లుగా చేరుస్తున్నారు. ఇన్ పేషెంట్లుగా చేర్చబడినవారిలో కొంతమందిని మరికొంత చికిత్స కోసం పోలీసు వ్యానులలో గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలిస్తున్నారు.

కత్తి సారా త్రాగి అస్వస్థతపాలయిన వారి సంగతటుంచి, మామూలుగా ఇతర చోట్ల సారా త్రాగినవారు కూడా అధిక సంఖ్యలో ఆసుపత్రికి రావడం జరిగింది. అయ్యా మేము కూడా సారా త్రాగాము. ఒకసారి పరీక్ష చేసి పంపేయండి" అని వారు అడగడం, వైద్యులు వారిని పరీక్ష చేసి, అవసరమయితే గుంటూరు పంపించడం జరుగుతోంది. సారా త్రాగినవారిలో అధిక సంఖ్యాకులు వ్యవసాయ కూలీలు. మంగళగిరి ఆసుపత్రి నుంచి నిన్న గుంటూరు జనరల్ ఆసుపత్రికి 20 మందిని పంపించారు. గుంటూరులో మొత్తము 30 మందిని నిన్న కొత్తగా చేర్చుకున్నారు. మంగళగిరిలో మొన్నటినుంచి 100 మందిని అవుట్ పేషెంట్లుగా చికిత్స చేసి పంపేశారు. కత్తి సారా త్రాగినవారిలో ఇక్కడ ఆరుగురు మరణించారు. మరోకరి పరిస్థితి విషమంగా ఉన్నది. ఆసుపత్రి సిబ్బంది ఆ రోగిని కంటికి రెప్పలా చూస్తున్నారు. పెదవడ్లపూడి ఆ పరిసరాలలోనే కత్తి సారా త్రాగడం వల్ల ఎక్కువమంది మరణించారు.

ప్రత్యక్ష సాక్షులు చెప్పిన దాని ప్రకారం పెదవడ్లపూడి సినిమాహాలు ప్రక్కన సారా దుకాణం ఉన్నది. జమలయ్య అనే వ్యక్తి దాని యజమాని. ఈ సారా దుకాణానికి మంగళగిరినుంచి సుబ్బారెడ్డి కంపెనీ సారాను సరఫరా చేస్తుంది. సినిమాహాలు ప్రక్కనే ఉండడం వల్ల సినిమాకు వచ్చిన వారు రాజేంద్రపాడు, పెదవడ్లపూడి గ్రామాలలో సినిమాకు వచ్చినవారు 18వ తేదీ రాత్రి జమలయ్య దుకాణంలో సారా త్రాగారు. చాలామంది ఆ తర్వాత వారి వారి వూర్లకు పోయారు. సారాలో ఏదో రసాయన పదార్థం, విషపు పెంపేది కలిసి ఉంటుందని అనుమానిస్తున్నారు. సారా త్రాగిన వారందరూ ఒకే వూరివారు కాకపోవడం వల్ల సారా ఎంతమంది త్రాగారో ఖచ్చితంగా ఎంతమంది అస్వస్థులయినారో, ఎంతమంది మరణించారో అధికారులకు అంతుచిక్కడం లేదు. కొన్ని చోట్ల మరణించినవారికి అంత్యక్రియలు జరిగిపోయినట్లు అధికారులకు వర్తమానం అందుతోంది. మంగళగిరి కంట్రాక్టరే తాడేపల్లి, మొదలయిన చోట్లకు సారాను సరఫరా చేస్తాడని తెలిసింది.

తుళ్లూరుకు చెందిన పెదరామయ్య అనే వ్యక్తికి సంబంధించిన ఉదంతం నిన్న సాయంకాలం పోలీసులకు తెలియవచ్చింది.

పెదరామయ్య తన కుమార్తె వివాహం కోసం రేపేంద్రపాడు వచ్చాడు. కాలువకు ఆవల ప్రక్కన ఉన్న పెదవడ్లపూడి వెళ్లి సారా దుకాణంలో బాగా సారా పట్టించి మరుసటి రోజు కూతురును అల్లుడిని వెంటపెట్టుకుని తుళ్లూరు వెళ్లిపోయాడు. అక్కడ మధ్యాహ్నం మరణించాడు. అతడి మృతదేహాన్ని ఖననం చేశారు. ఎవరో చెప్పిన మీదట నిన్న బంధువులు వచ్చి ఇక్కడ పోలీసులకు పెదరామయ్య మరణం గురించి ఫిర్యాదు చేశారు. ఇలాంటి కేసులు పోలీసుల దృష్టికి చాలా వస్తున్నాయి.

సహజమయిన మరణం సంభవించిన సందర్భాలలో మరణించినవారి బంధువులు ప్రభుత్వ సహాయం అందుతుందనే కారణంగా తర్వాత వచ్చి ఫిర్యాదు చేస్తున్నారేమోనని అధికారులకు ఒక సందేహం ఎదురయింది. అందుకని బాగా ఆరాతీసిన తర్వాతనాని వారు కేసును రికార్డు చేయడంలేదు. కత్తిసారాత్రాగిన వారిలో అనేక మంది స్త్రీలు కూడా వుండడం విశేషం. మరణించిన వారిలో ఒక స్త్రీ కూడా వున్నది.

కత్తిసారాత్రాగినవారు ఏయే గ్రామాలలో వున్నారో అనా తియడం పోలీసు, రెవిన్యూ శాఖకు కష్టమయిపోతోంది. అయినా కూరల్ డి. ఎస్. పి. శ్రీ లక్ష్మీనారాయణ ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు అధికారుల దళం నిర్విరామంగా నిరామం లేకుండా మంగళగిరి, పెదవడ్లపూడి, తాడేపల్లి ప్రాంతాలలో దర్యాప్తు చేస్తున్నారు.

మంగళగిరి పోలీసు స్టేషన్‌లో పోలీసులు సారా సీసాలకు, సారా డబ్బాలకు పీళ్ళు వేయడం కన్పించింది. పోలీసులు 2000 లీటర్లు సారాను స్వాధీనం చేసుకొన్నారు. ఈ సారా మచ్చుకు రసాయనిక పరీక్షకోసం పంపిస్తున్నారు.

క్రయిమ్‌బ్రాంచి సి. ఐ. డి. అధికారులు తమ సిబ్బందితో కూడా ఇక్కడ మకాం వేసి అనుమానితులనుపట్టుకొనివచ్చి ప్రశ్నిస్తున్నారు. సారా కంట్రాక్టర్ శ్రీ సుబ్బారెడ్డిని అరెస్టు చేశారు. మిగిలినవారికోసం గాలిస్తున్నారు.

నిన్న సాయంకాలానికి మరణించినవారి సంఖ్య 27కి చేరింది. తెనాలి, మంగళగిరి, గుంటూరు ఆసుపత్రులలో 123 మంది చికిత్సపొందుతున్నారు. డి. ఎం. ఒ. శ్రీ జి. సోమసుందరం ఇక్కడ మకాంచేసివున్నారు. కత్తిసారా త్రాగి మరణించిన 27 మంది పేర్లు ఇవి: బి. వీరయ్య, సి.హెచ్. యల మంద, బి. వెంకట్రామయ్య కోటయ్య మరియాదాసు, షేక్‌జానీ, ఎస్. సాంబశివరావు, ఎల్. అప్పుస్వామి, జె. వెంకటేశ్వర్లు, కె. పాండు, సి. అంజయ్య, సి. పాపయ్య, కె. సుబ్బారాయుడు, ఎం. నాగయ్య, షేక్‌మస్తాన్, సి.హెచ్. వీరయ్య, ఎం. పెదరామయ్య, ఇ. భుజంగరావు, జె. ప్రభాకరావు, పి. బుడే, బి. బుడే కె. నరసమ్మ, కె. ఏసు, పి. వెంకటేశ్వర్లు, టి. నాగరాజు, జి. సాంబశివరావు, ముపాకరరావు.

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

59 వ సర్గ

ఏతత్ ఖాద్యాయతత్ భక్ష్యం
హనుమాన్ మారుతాత్మజః
భాయా సహితమశ్నీయాత్
మమ పక్షం పక్షవర్ధనమ్ 1

అనిలనందనుడు హనుమంతుడు ఇలా వృత్తాంతమంతా చెప్పి తిరిగి చెప్పనారంభించాడు.

సహితో రాఘవోద్యోగ
స్సుగ్రీవస్య చ సంభ్రమః
శీలమాసాద్య సీతాయా
మమ చ ప్రీతిరుత్తమా 2

రామునిమీద ప్రయత్నం, మనరాజు ఉత్సాహం సఫలమయాయి. పతివ్రతా ధర్మాలను తు.చ. తప్పక పాటిస్తున్న సీతామహాదేవి శీలాన్ని గ్రహించి ఆనందభరితమయింది నా మనస్సు.

అంత దుర్మార్గుని నిర్బంధములో, ఆలాటి రాక్షసుల తర్జనభర్జనలకు లోనుకక అగ్నిశిఖ లాగున్న సీతాదేవి శీలాన్ని ఎవ్వరూ ఏవిధంగానూ కించిత్ సడలించ లేదని హనుమంతుని అభిప్రాయం.

ఆర్యాయా స్సదృశం శీలం
సీతాయాః ప్లవగర్షభాః
తపసా ధారయేల్లోకాన్
క్రుద్ధా వా నిర్దహేదపి 3

పూజ్యురాలు సీతాదేవి తన శీలబలముతో, ఆర్యధర్మముతో కనికరించిందా లోకాలను కాపాడగలదు. కినుక వహించిందా సమూలంగా భస్మీపటలం చెయ్యగలదు.

(వ రి వ రం)

లేవీ సారాయి

అనకాపల్లి, మే 21 : ఎస్. ఎస్. సి. పరీక్షల సమాధాన పత్రాలను దిద్దడానికి మంజూరు చేసే ప్రతిఫలాన్ని పత్రానికి 45 పైసల నుంచి ఒక రూపాయికి పెంచాలను సమాధాన పత్రాలను దిద్దే వారందరూ నిన్న ఇక్కడ సమావేశై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రధాన పరీక్షాధికారికి యిచ్చే లోజువారీ భత్యాన్ని 25 రూపాయలకు, ప్రత్యేక సహాయ పరీక్షాధికారికి యిచ్చే ప్రతిభత్యాన్ని ఎనిమిది రూపాయలకు పెంచాలని కూడా వారు కోరారు. తమ మకాం సమీపంలో కరువు భత్యాన్ని పది రూపాయలకు పెంచాలని కూడా వారు కోరారు. 24 వ తేదీలోగా తమ కోర్కెలకు ప్రభుత్వం అంగీకరించక పోయినట్లయితే తాము ప్రత్యక్ష చర్యకు దిగవలసివస్తుందని వారు హెచ్చరించారు.

భారీ వర్షాలు

కర్నూలులో నిన్న భారీ వర్షం కురిసింది. ఇంతవరకు 70.5 మిల్లీమీటర్ల వర్షం పడింది.

పత్తికొండ, దోన్, నందికొట్కూరు ప్రాంతాలలో కూడా వర్షాలు పడినట్లు వార్తలు వచ్చాయి. వ్యవసాయ పనులకు ఈ వర్షం చాలా మంచిది.

సంజీవయ్య వర్ధంతి

స్వర్గీయ దామోదరం సంజీవయ్య ద్వితీయ వర్ధంతి ఉత్సవాన్ని శ్రీ రామనగర్ నివాసులు శ్రీ కె. నాగిరెడ్డి అధ్యక్షతన మొన్న ఇక్కడ నిర్వహించారు. సంజీవయ్య జయంతి సందర్భంగా స్మారక లిపాలా బిళ్ళను జారీ చేయవలసిందిగా పత్రాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీ సంజీవయ్యకు ఆగిన స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలను కోరారు. మాజీ మంత్రి శ్రీ దామోదరం మునిస్వామి, శ్రీయుతులు మాదన్న, శేషన్న, రహీంఖాన్, తిమ్మారెడ్డి, చురన్‌లాల్ ప్రభృతులు కూడా ప్రసంగించారు. శ్రీ జంపాల శివయ్య సందర్భ సమర్పణ చేశారు.

రచయితల సభ

కరట్లపుల జిల్లా అభ్యుదయ రచయితలు ఇక్కడ సమావేశమై జిల్లాలో జిల్లా మహాసభ జరుపాలని తీర్మానించి ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. స్వ.వి

నలుగురు విప్లవ రచయితల అరెస్టు

హైదరాబాద్, మే 21 : నలుగురు విప్లవ రచయితలు సహా ఏడుగురిని అరెస్టుచేశారు. కేంద్ర నేరాలపరిశోధన విభాగంవారు సికింద్రాబాద్ కుట్రకేసులో ఈ అరెస్టులు జరిగాయి. వీరిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జుడిషియల్ నిర్బంధంకు ఉత్తర్వులిచ్చారు.

ప్రభుత్వం పట్ల అసంతృప్తిని కలిగించడానికి రచయితలు ప్రయత్నించినట్లు అరోపణ చేశారు. సాయుధ విప్లవాన్ని ప్రబోధించారని కూడా ఆరోపణ. శ్రీయుతులు పరవరరావు, ఎం. టి. ఖాన్, మధుసూదనరావు, వెరబందరాజు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

జూన్ 4న రిక్విజిషన్ సమావేశం

పాట్నా, మే 21 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ గఫూర్‌ను తొలగించాలని కొరుతూ శాసన సభ కాంగ్రెస్ పార్టీ రిక్విజిషన్ సమావేశాన్ని జూన్ 4 న జరపాలని సుమారు మంది అనుమతి పత్రములు నిన్న నిర్ణయించారు. వీరి ప్రతినిధివర్గం నేడు ఢిల్లీ వెడలింది.

తాయ్‌లాండ్ మంత్రివర్గం రాజీనామా

బ్యాంకాక్, మే 21: తాయ్‌లాండ్ మంత్రివర్గం తన రాజీనామాను రాజ ఆతుల్య తేజకు సమర్పించింది.

ప్రధాని శ్రీ సన్య ధర్మశక్తి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొనబడింది.

న్యూఢిల్లీ, మే 21 : జనసంఘం కార్యవర్గం ఈ నెల 31 నుంచి ఇక్కడ సమావేశమై దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితులను చర్చిస్తుంది.

అభివృద్ధిలేవీ: శ్రీకాకుళం జిల్లా రైతులకు మంత్రి విజ్ఞప్తి

శ్రీకాకుళం, మే 21: మద్యతరగతి నీటి పారుదల శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు పెదపెంకి సంచాయితీలో జరిగిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల ద్వారా పనులు చేయించుకొనే విషయంలో శ్రీకాకుళం, విశాఖపట్నం రైతులకు లభించినంత శ్రద్ధ చూపడం లేదన్నారు. ప్రాజెక్టులను సమగ్రంగా నిర్మించడానికి వీలుగా రైతులు ముందుగానే అభివృద్ధి లేవీని కట్టడానికి బ్యాంకులో డిపాజిట్టు చేయాలని ఆయన సూచించారు. 16 గ్రామాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించగల పెదరాంని రిజర్వాయర్ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ పథకం అమలుకు 64 లక్షల రూపాయల ఖర్చవుతుందన్నారు. బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం తాలూకాలకు ప్రయోజనం చేకూర్చగల బంటుమక్కువ, జంజావతి పథకాల అమలు పట్ల గట్టి శ్రద్ధ చూపగలమని ఆయన హామీనిచ్చారు. స్వ.వి

బొంబాయిలో ధరలు తగ్గుముఖం

బొంబాయి, మే 21 : బొంబాయి నగరంలో గత కొన్నిరోజులుగా ధరలు తగ్గుముఖం పట్టినట్టు మహారాష్ట్ర ప్రభ

రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం సాధ్యంకాదని కేంద్రం స్పష్టీకరణ: అదనపు వనరులు కూర్చుకోవాలని సలహా

న్యూఢిల్లీ, మే 21 : బడ్జెట్ అంచనాలలో లోటును భర్తీ చేసుకోవడానికి ప్రత్యేక సహాయం చేసే స్థితిలో కేంద్రం లేదని, రాష్ట్రప్రభుత్వాలకు నిర్మొహమాటంగా తెలియజేశారు.

వర్తమాన సంవత్సరానికి రాష్ట్రాలలోని బడ్జెటులు ప్రతిపాదించడం పట్ల కేంద్రం అసంతృప్తిని వ్యక్తం చేసింది.

వర్తమాన సంవత్సరంలోనే అదనపు వనరులకు కృషి చేసే బడ్జెట్ లేదా సరిపడ్డదానికి కృషి చేయవలసిందిగా ఆర్థికమంత్రి శ్రీ వై.బి.చవాన్ రాష్ట్రప్రభుత్వాలకు వ్రాశారు.

ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితి దృష్ట్యా అత్యవసరంకాని తక్కువ ప్రాధాన్యం గల ఖర్చులను తగ్గించవలసిందని రాష్ట్రాలకు శ్రీ చవాన్ సలహా యిచ్చారు.

ఆహార ప్రణాళిక పెట్టుబడులకు అదనపు వనరులను—ముఖ్యంగా వ్యవసాయరంగంపై పన్నుల ద్వారాను, నీటిపారుదల, విద్యుత్ రేట్ల సవరణ ద్వారాను—సమకూర్చుకోవలసిందిగా రాష్ట్రాలకు ఆయన సలహా సూచించారు.

తక్కువ కాలంలో మంచి ఫలితాలను యిచ్చే పథకాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

పలు రాష్ట్రాల బడ్జెట్‌లలో ప్రారంభ నిలువలు లేకపోవడం, నిరుత్పాదకమైన లోటు బడ్జెట్ మాటడం జరిగింది. ఈ బడ్జెట్‌లపై సమీక్ష జరిపిన తరువాత రాష్ట్రాలకు శ్రీ చవాన్ ఈ లేఖ వ్రాశారు. అదనపు వనరులకు పెట్టి రాష్ట్రాలు సొంతంగా ప్రయత్నం చేయలేదు. మిగిలిన రాష్ట్రాల 74—75 బడ్జెట్‌లో ప్రారంభ నిలువలలోను. 257.15 కోట్ల ఏడాది విలువ లోటు 175 కోట్లు ఉన్నాయి.

—::—

కృష్ణా జిల్లాలో ఎరువుల పంపిణీ

విజయవాడ, మే 21 : కృష్ణాజిల్లాలో మే, జూన్, జులైలలో నాలుగువేల టన్నుల ఎరువుల పంపిణీ అవుతాయి. ఆహారధాన్యాల పంటలకు 75శాతం, ఇతర పంటలకు 26 శాతం పంపిణీ చేస్తారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షతన జిల్లా ఎరువుల సంఘం శనివారం నాడు సమావేశమై పై నిర్ణయం తీసుకున్నది. తహసీల్దార్లు జారీచేసిన గుర్తుకార్డులపై నిర్ణీత సహకార సంఘాల ద్వారా ఈ ఎరువుల పంపిణీ జరుగుతుంది.

విబంధరాజ్యాల పాత్ర: టిటో వివరణ

బెల్‌గ్రేడ్, మే 21 : విబంధ రాజ్యాలు, యితర బడుగు దేశాల ప్రవేశం లేకుండా ముఖ్యమయిన ఏ అంతర్జాతీయ సమస్య కూడా పరిష్కారం కాజాలదని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నొక్కి చెప్పారు.

యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'కమ్యూనిస్టు' విలేఖరికి యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

సమాన స్థాయిలో ఆర్థిక, రాజకీయ సంబంధాలు ఉండాలని మైత్రిలేని దేశాలు చేస్తున్న వాదాన్ని సామ్రాజ్యవాద దేశాలు అంగీకరించవని బడుగు దేశాలపైనా ముఖ్యంగా విబంధ దేశాలపైనా అదే విధాలుగా ఒత్తిడి తెస్తుంటాయని ఆయన అన్నారు.

దాని అల్జీర్సు మహాసభలో విబంధ దేశాల సంఘీభావం, సహకారం పెరిగిందని ఈ వాస్తవాన్ని అంతర్జాతీయ గుర్తించాలని టిటో అన్నారు.



ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తణుకులో సరస్వతీ మహిళామండలి భవనానికి ప్రారంభోత్సవం చేసిన దృశ్యం.

రాష్ట్రపతి ఎన్నికపై కేంద్రం వాదానికితమిళనాడుమద్దతు

న్యూఢిల్లీ, మే 21 : ప్రస్తుత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆగస్టులో పదవీ విరమణ చేసే లోగా రాష్ట్రపతి ఎన్నికల నిర్వహణకు, ఒక శాసనసభ లేక కొన్ని శాసన సభల రద్దు అవరోధం కారాదన్న కేంద్ర ప్రభుత్వం వైఖరిని తమిళనాడు ప్రభుత్వం పూర్తిగా సమర్థించింది.

తమిళనాడు అడ్వకేట్ జనరల్ శ్రీ ఎస్. గోవిందస్వామినాథన్ నిన్న సుప్రీం కోర్టులో వ్రాతమూలకమైన వాదనలను దాఖలుచేస్తూ, ప్రస్తుతం వున్న శాసన సభలకు ఎన్నిక కాబడిన సభ్యులు మాత్రమే రాష్ట్రపతి ఎన్నికకు వోటింగులో పాల్గొనవలసిన రాజ్యాంగ నిబంధనలు రెలుపుతున్నవని వాదించారు.

గుజరాత్ అసెంబ్లీ రద్దు అయినప్పుడు కారణంగా రాష్ట్రపతి నిర్వాచకుల వాయిదావేయాలా అన్న సమస్యపై సలహా ఇవ్వవలసిందిగా కేంద్రం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని సుప్రీం కోర్టు ఈ విషయమై శుక్రవారం మంచి వివరణ ప్రారంభిస్తున్నది.

ముఖ్యమంత్రితో ఆస్ట్రేలియా డిప్యూటీ కమిషనర్ సమావేశం

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, మే 21 : ఆస్ట్రేలియా డిప్యూటీ హై కమిషనర్ శ్రీ డబ్ల్యు. జి. మిల్లర్ నిన్న ముఖ్యమంత్రిని బేగంపేటలోని వారి బసలో కలుసుకొని మాట్లాడారు.

శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ

హైదరాబాద్, మే 21 : ప్రభుత్వ పరిపాలనలో కొత్తగా ఏర్పాటుచేసే తెలుగు అభివృద్ధిశాఖ ప్రత్యేకాధికారిగా శ్రీ గుంటూరు శేషేంద్రశర్మను నియమిస్తున్నట్లు తెలుస్తోంది.

జిల్లాల అభివృద్ధికి పరిశ్రమల ప్రారంభం: ముఖ్యమంత్రి వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

మహబూబ్‌నగర్, మే 21: ప్రభుత్వం పరిశ్రమలు ప్రారంభిస్తుందని త్వరలో జిల్లాల అభివృద్ధికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు నాగర్‌కర్నూలు సభలో పేర్కొన్నారు.

నాగర్‌కర్నూలులో ప్రసూతి వార్డుకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి లక్ష రూపాయలు వ్యయం అవుతుంది. ప్రజలు రు. 75 వేల విరాళం యిచ్చారు. ముఖ్యమంత్రి రు. 75 వేలు చెక్కును శ్రీ జార్‌సేథి అందజేశారు. ప్రసూతాలక్కుడు నిబ్బందిని పరికరాలను మంజూరు చేయవలసి చేస్తారన్నారు.

హరిజనులనీల పూర్తి గావించడానికి అవసరమైన మొత్తాలను త్వరలో విడుదల చేస్తారన్నారు. అవసరమైన వారికి యిండ్ల స్థలాలు యిస్తారన్నారు.

ఎరువుల పంపిణీ సక్రమంగా జరుగడానికి రాష్ట్రస్థాయినుండి గ్రామస్థాయి వరకు సంఘాలు ఏర్పాటు చేశారు.

జూన్ 1 నుండి ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో త్వరలో భూసంస్కరణలు అమలు జరుపుతారని చెప్పారు. ఈ సంవత్సరం మరి ఆరువేల మంది విద్యార్థులకు గ్రాంటు ప్రభుత్వం యివ్వదలచిందనిచెప్పారు. పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె.రెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వి. ఎస్. గౌడ్, సరవప్ప, అయ్యప్ప, జగన్నాథం ఎం. ఎల్. ఎ. లు, నరసిరెడ్డి, రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి. లు జంగిరెడ్డి, బాలస్వామిరెడ్డి, ప్రభాకరరెడ్డి ప్రసంగించారు. కలెక్టరు శ్రీ గిలూర్ హైదర్‌రజా, డి. ఆర్. ఒ. శ్రీ టి. నాగలక్ష్మం అధికారులు, అధికారులు సమావేశానికి హాజరయారు. పది వేల మంది హాజరయారు. ముఖ్యమంత్రికి వేసిన పూలమాలను శ్రీ బి. పార్థసారథి చేంలో ఆరువేలరూపాయలకు పాడారు.

120 మంది హరిజనులకు ఇళ్లస్థాలాల పట్టాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

నూజివీడు తాలూకాలో బంజరుభూముల పంపిణీ

నూజివీడు, మే 21 : కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ఇచ్చిన ప్రత్యేక ఉత్తర్వుల మేరకు 1—5—74 నుండి నూజివీడు తాలూకాలో యు. 17500 బంజరు భూమిని 128 నిరుపేదలకు పట్టాలు ఇచ్చారు. ఈ తాలూకాలో ఇప్పటివరకు మొత్తం యు 5256 ల భూమిని 3678 మంది భూమిలేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడం జరిగింది.

—:o:—

ముఖ్యమంత్రి బెంగుళూరు పర్యటన

హైదరాబాద్, మే 21: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 22వ తేదీ ఉదయం విమానంలో బెంగుళూరు వెడతారు. 23, 24 అక్కడ ఉంటారు. 25 సాయంత్రం తిరిగివస్తారు.

బస్సు ప్రమాదంలో విలేఖరులకు గాయాలు

విజ్జూరు, మే 21: ప్రతిభా విలేఖరుల బృందం ప్రయాణం చేస్తున్న మీనీ బస్సు యిక్కడికి 20 కిలో మీటర్ల దూరంలో ప్రమాదానికి లోనైంది. బస్సు కంట్రోలు తప్పిపోయి పెట్టుపుటం దగ్గర పాటాత్తుగా నిలిచి పోయింది. ఫలితంగా ఒక విలేఖరికి మోకాటి చిప్ప కీలు జారిపోయింది. మరొక విలేఖరికి తల పై గాయమైంది. తక్కిన వారికి స్వల్ప గాయాలయ్యాయి.

విలేఖరులు మొన్న జోలార్‌పేట నుండి తిరిగి వస్తుండగా యీ ప్రమాదం సంభవించింది.

—:o:—

ఆంధ్రకేసరి వర్ధంతి

విజయవాడ, మే 21 : స్థానిక భగత్‌సింగ్ సేవాదళం ఆధ్వర్యాన ఈ రోజున ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశంపంతులు 17వ వర్ధంతి సభ సేవాదళం కార్యాలయంలో జరిగినది.

సేవాదళం అధ్యక్షులు శ్రీ నూకల రామారావు అధ్యక్షతవహిస్తూ, ఆంధ్రకేసరి పర్యవసానం పదించి పదిహేడు సంవత్సరాలైనా ఆంధ్ర ప్రజలు ఆయనను మరచిపోలేదని, అందుకు కారణం ప్రకాశంగారి నిరుపమ త్యాగశీలమేనని, నానాటికి స్వార్థం పెరిగిపోతున్న ఈ రోజులలో ఆంధ్ర కేసరి వంటి త్యాగధనులను గుర్తుకు తెచ్చుకొని వారి అడుగుజాడలలో నడవడం యువతరం కర్తవ్యమని అన్నారు.

ఆంధ్రకేసరి జీవిత విశేషాలను వివరిస్తూ శ్రీయుతులు డి. కృష్ణమూర్తి, డి. రాజారావు, బి. సుబ్బారావు, ఎస్. వి. మల్లిఖార్జునరావు ప్రభృతులు ప్రసంగించారు.

సేవాదళం కార్యదర్శి శ్రీ తోటదుర్గారావు వందన సమర్పణ చేశారు.

ముఖ్యమంత్రితో శ్రీ కొమ్మారెడ్డి సమాలోచన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, మే 21 : పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ నిన్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కలుసుకున్నారు. ప్రధాన మంత్రికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల గూర్చి వ్రాసిన లేఖను తాము పత్రికలకు ఇవ్వలేదని ఆయనచెప్పారు.

తమను గూర్చి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఒకస్థానిక దినపత్రికలో ఏదో వ్రాయించి పందువలనే తాము ప్రధానికి వారిని గూర్చి లేఖ వ్రాయవలసివచ్చిందని ఆయన చెప్పుకున్నట్లు తెలుస్తున్నది. ప్రధానమైన అధికార పదవులలో ఉండవలసినవారు ఎలాంటి వారు ఉండాలో వారి లక్షణాల గురించి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు జారీచేసిన ఒక ఉత్తర్వాన్ని బట్టి కూడా ఆ లక్షణాలన్ని ఎంతవరకు ఇక్కడ అన్వయిస్తున్నాయో పరిశీలించవలసిందిగ కూడా ఆయన తెలిసినట్లు తెలుస్తున్నది. తాము ఎలాంటి విచారణకయినా సిద్ధమేనని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులపైనా తాము చేసిన ఆరోపణల బుజువు చేయగలమని చెప్పినట్లు తెలుస్తోంది.

తమపై ఎలాంటి విచారణజరిపినా సిద్ధమే నన్నారు. అలాగే ఎదిరిపీద ఆరోపణలు ఉంటే విచారణకు వారు సిద్ధంగా ఉండాలని చెప్పినట్లు తెలుస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు సంఘం తమను గూర్చిచేసిన తీర్మానంపై ఆయన కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు శంకర్ దయాల్ శర్మకు ఒక తంతిని యిచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్తు అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ముఖ్యమంత్రి సమక్షంలో కూర్చుని అంతరంగికమైన వ్యవహారాల గూర్చి మాట్లాడుకొనడం మంచిదని ఒక అభిప్రాయం వ్యక్తమయినట్లు తెలుస్తోంది.

నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెసు నుంచి తాత్కాలికంగా తొలగింపబడినకాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ చక్కిలం శ్రీనివాసరావు వారి అనుయాయులు కూడా నిన్న సాయంత్రం ముఖ్యమంత్రిని కలుసుకున్నారు.

తమ జిల్లాలో మొన్న ఎన్నికలలో జరిగిన సంఘటనల గూర్చివారు ప్రస్తావించినట్లు, కాంగ్రెసు శిక్షణకు ఎవ్వరు కాపాడగలిగినట్లు వారు హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

రైల్వే సమ్మె పరిష్కారానికై మరో యత్నం: డాంగే వెల్లడి

న్యూఢిల్లీ, మే 21 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న సాయంత్రం శ్రీనగర్‌నుంచి ఢిల్లీకి తిరిగి రావడంతో, రైల్వే సమ్మె పరిష్కారానికి ప్రభుత్వం ఏదో ఒక విధంగా చొరవ తీసుకోగలదని రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘం నాయకులు ఆశిస్తున్నారు. సమ్మె ప్రారంభమై నేటికి 14 రోజులయింది. అనేక ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లను పునరుద్ధరిస్తున్నట్లు, బుధవారి హోజరులో పరిస్థితి మెరుగయినట్లు రైల్వేశాఖ ప్రకటించింది.

సమ్మెను అణచివేయాలన్న ప్రభుత్వ ప్రయత్నం విఫలం అవుతున్నదనీ సమ్మె చేస్తున్న వారిపైన, వారి కుటుంబాలపైన దమననీతితో వ్యవహరిస్తున్నారనీ జాతీయ సమన్వయ సంఘం ప్రకటించింది. నేడు అణచివేత వ్యతిరేకదినంగా పాటించాలని ఈ సంఘం నిశ్చయించింది.

ఈ సమస్యకు ప్రధానినుంచి ఒక పరిష్కారాన్ని పొందడానికి ఐ. ఎ. టి. యు. సి., ఇతరులు మరో ప్రయత్నం చేస్తున్నట్లు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ డాంగే నిన్న చెప్పారు. సమ్మె పరిష్కారానికి అదే సూత్రాలను ప్రధానికి వివరించడం జరిగింది. కాని సమ్మెను ఉపసంహరించాలని ఆమె సలహా ఇవ్వడం తప్ప మరేమీ సూచనప్రాయంగా నయినా తెలుపలేదని ఆయన చెప్పారు. ప్రస్తుత పరిస్థితిలో అది అమలు చేయడానికి సాధ్యం కాని షరతనీ, దీనిలోపాటు ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చినదే దీనిని అమలు చేయడం కుదరదనీ డాంగే అన్నారు. ఈ విషయంపై తాము మేము ప్రధానికి ఒక లేఖ వ్రాయనున్నామన్నారు.

ఉత్తర రైల్వే మినిస్టీరియల్ సిబ్బంది సమ్మె విరమణ

అఖిలభారత రైల్వే మినిస్ట్రీరియల్ సిబ్బంది ఉత్తర రైల్వే విభాగంవారు సమ్మె నోటీసును ఉపసంహరించుకుంటూ రైల్వే మంత్రి శ్రీ ఖురేషికి లేఖ వ్రాశారని ప్రభుత్వం ప్రకటించింది. ప్రధాని, రైల్వే మంత్రి చేసిన విజ్ఞప్తిపై వారి చర్య తీసుకుంటున్నారు. ఉత్తర రైల్వేలో సమ్మె ఉపసంహరించిన సంఘాలలో ఇది మూడవది.

2 వేల మంది ఉద్యోగుల చేరిక

గౌహతి : సమ్మె చేస్తున్న రెండు వేల మందికిపైగా ఉద్యోగులు పనులలో చేరడంలో, ఈశాన్యరైల్వేలో రైళ్లరాకపోకల పరిస్థితి బాగా మెరుగయిందని రైల్వే ప్రతినిధి ఒకరు చెప్పారు. గత 24 గంటలలోను ఈ రైల్వే 65 గూడ్సు, 36 పాసింజరు రైళ్లు నడిపింది. ఇంతవరకు 618 మందిని అరెస్టు చేశారనీ, సుమారు 400 మంది ఉద్యోగులు బర్తరఫ్ అయ్యారనీ కూడా ఆయన చెపారు.

— :o: —

కాంగ్రెసు పటిష్ఠతకు కృషి చేయండి: శ్రీ వీరమాచనేని విజ్ఞప్తి

నున్నపరం, మే 21 : దుండగులను అదుపులో పెట్టడానికి ప్రజలు ఏమాత్రం జంకు పడరాదని, నిన్న సాయంత్రం స్థానికబ్లాక్ కాంగ్రెస్ కార్యాలయ భవన ప్రారంభోత్సవ సభలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ చెప్పారు.

కాంగ్రెస్ ఆశయాలను చెప్పుతూ, వ్యక్తిగత స్పర్థలు లేకుండా కాంగ్రెస్ పటిష్ఠతకు కృషి చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు మూల్పూరు వెంకటేశ్వరరావు, ఎం. ఎల్. ఎ. శ్రీమతి టి. ఇ. ఎస్. ఆనందబాయ్, డాక్టరు ఎల్. వెంకటేశ్వరరావు అంబా రామారావు, చింతపల్లి సుబ్బారావు, సర్పంచి జాస్తి వెంకటేశ్వరరావు ఇంకా పండలాది కార్యకర్తలు, పలువురు సర్పంచిలు పూలెగింపులో పి. సి. సి. అధ్యక్షులను కార్యాలయం పిడ్డకు తీసుకొచ్చారు.

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిపి, కాంగ్రెస్ జండాను ప్రతిష్ఠాపించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మూల్పూరు వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. ఎం. ఎల్. ఎ. ఆనందబాయ్ ప్రసంగించారు. బలహీన వర్గాల తరపున శ్రీ కుంచేటి వీరరాఘవయ్య, ప్రత్యేకాటి ఆదినారాయణ విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు. సర్పంచి శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. స్వ.వి

—:o:—

పవర్‌పేట దగ్గర స్త్రీ మృతి

ఏలూరు, మే 21 : నిన్న మధ్యాహ్నం యిప్పటి పవర్‌పేట రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని సుమారు 40 వయస్కురాలు ఒక స్త్రీ విజయవాడ వైపుగా వస్తున్న గూడ్సు బండి క్రింద పడి మరణించింది. ఈమె రైల్వే లైను దాటుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్వ.వి.

అణచివేత వ్యతిరేక దినం

న్యూఢిల్లీ, మే 21 : రైల్వే పనివారి సమ్మెను ఉధృతం చేయాలని జాతీయ సమన్వయ సంఘంవారు నిర్ణయించారు. మే 21న సెంట్రల్ ట్రేడ్ యూనియన్‌లు అణచివేత వ్యతిరేక దినం పాటిస్తున్నాయి.

సమన్వయ సంఘ కార్యవర్గము రెండు గంటలు సమావేశం జరిపింది. సమ్మెను ఉపసంహరిస్తున్నట్లు ఏ సంఘం ప్రకటించినా దానిని ఖాతరు చేయరాదని పనివారికి విజ్ఞప్తి చేసింది. పరిగణనలోకి తీసుకోవలసిన కోరింది. సమ్మెను ఉపసంహరించే హక్కు ఏ సంఘానికి లేదన్నారు.

డివిజన్ స్థాయిలో పనిచేస్తున్న అధికారంలేని వ్యక్తులు కొన్ని ప్రకటనలు చేశారు. అలాంటి ప్రకటనలు చేయవలసిందిగా రైల్వే అధికారులు వారిని ఎత్తిడి చేశారని కూడా కార్యవర్గమువారు అంటున్నారు. రైల్వే పనివారిని పెడదోవ పట్టించడానికి ఆ ప్రకటనలు సంపిణీ చేస్తున్నారన్నారు.

దేశంలో తూర్పు, పశ్చిమ ప్రాంతాలలో రైల్వే పనివారిపైన జరుగుతున్న పోలీసుల హింసకాండ సాగిస్తున్నారని, గాలింపు జరుపుతున్నారని అనేక నివేదికలు వారం చేరుతున్నవని, కొన్నిచోట్ల సమ్మెను సడల్పు చేయడానికి ఉపయోగించలేదని, సంఘం కార్యవర్గం పేర్కొన్నది. చాలా రైల్వే కాలనీలలో భీభత్సం నెలకొన్నదన్నారు.

అధికారుల సమ్మెను ఉధృతం చేయడమే దీనికి పరిష్కార మార్గమన్నారు.

అణుశక్తి పరీక్ష వివరాల మదింపు 6 నెలల వరకు సాధ్యం కాదు: సేత్నా వివరణ

బొంబాయి, మే 21 : గత ఆదివారం నాడు భూగర్భంలో జరిగిన అణుశక్తి పరీక్ష జరిగిన చోటు వద్ద వివరాలను సేకరించి, దానిని మదింపు చేయడానికి కనీసం ఆరు నెలలు పట్టగలదని అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ హెచ్. ఎన్. సేత్నా నిన్న పత్రికలవారితో చెప్పారు.

ఇలాంటి భూగర్భ అణుశక్తి పరీక్షలను అమెరికా, రష్యా కూడా నిర్వహిస్తున్నాయని ఆయన చెప్పారు. అమెరికా గ్యాస్ కోసము, రష్యా క్రూడ్ ఆయిల్ రంగంలో వినియోగం నిమిత్తం ఇలాంటి ప్రయోగాలు చేశాయని, అయితే భారతదేశం ఏ దేశమూ ఇలాంటి ప్రయోగాలను త్రవ్వకానికి, లోతు చేయడానికి, కాలువలను తవ్వి చేయడానికి ఉపయోగించలేదని, దీనికి కారణం బహుశా రేడియో ధార్మిక శక్తి అని అన్నారు. ఈ ప్రయోగాల తర్వాత, తయారు అయిన గ్యాస్‌ను అమెరికా భారతదేశం వ్యాపారం కోసం విడుదల చేయలేదు, దీనికి కారణం రేడియో ధార్మిక శక్తి అని అన్నారు.

భారతదేశం తన విజ్ఞానాన్ని గాస్, క్రూడ్ ఆయిల్‌ల సాధనకు వినియోగించదలచిందని, ఆయన మరోమారు స్పష్టం చేశారు.

—:o:—

బెంగుళూరు, మే 21 : బొంబాయి నుంచి బెంగుళూరుకు చేతి గడియారాలను చాటుగా రవాణా చేసే బృందాన్ని మొత్తంగా కస్టడీలో నిర్బంధ పట్టుకొనగలిగినట్లు ప్రకటన జరిగింది.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?

అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరామ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!



మిరప

జొన్న

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి. అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి. అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ.

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు. ఇంతెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు.

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృధాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన తొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు. ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృధాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు ధృడమైన ప్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి:
నీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృధా అవుతుంది. భాస్వరామ్లము నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.



గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి:
గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీని వలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి:

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

coromandel gromor

చేనుకు చేవ, రైతుకు రొక్కం—గ్రోమోర్

AIYAR5-CF 427 T1

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

మిషనరీ

"మోడీ"నుండి ఎగుమతికి తగిన పరిస్థితిలో యంత్రములు (లేతులు, డ్రిల్లింగ్‌లు, వెల్డింగ్ ట్రాన్సుఫార్మర్లు, గ్రైండర్లు, షేపర్లు, స్టెప్ (ప్రెస్‌లు) ప్రింటింగు ప్రెస్సులు, సా మిల్లు యంత్రములు కొనండి. దక్షిణభారతదేశమంతటా వేలాది యంత్రములు పనిచేయుచున్నవి. బదులేండ్లుహామీ. సరసమైన ధరలు. పందలాది యంత్రములు సంసిద్ధముగా నున్నవి. పూర్తిసమాచారమునకు విచారించండి. సంతృప్తిపొందండి. హైప్రెషర్ వస్తువులకూడా వెంటనే లభించును. 28/ఇ, పోస్టుఆఫీసువీధి, మద్రాసు—1.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ
నోటిఫికేషన్

ఈ యూనివర్శిటీకి చెందిన యీ క్రింద వివరింపబడిన 1974 మే / జూన్ పరీక్షలు లోగడ ప్రకటింపబడిన తేదీలలో గాక, ప్రస్తుతము ఆయా పరీక్షలకు యెదురుగా గుర్తింపబడిన తేదీలలో జరుపబడునని యీ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

క్ర. నెంబరు	పరీక్ష యొక్క పేరు	ప్రారంభింపబడు తేదీ
1.	మెట్రిక్యులేషన్, ప్రీ—యూనివర్శిటీ, మరియు హోరియంటల్ టైటిల్సు (ఎంట్రెన్సు పరీక్షతో సహా) బి.మ్యూస్ డిగ్రీ మరియు మ్యూజిక్ టైటిల్సు.	10 జూన్ 1974
2.	పార్టు I — మొదటి ఏడాది బి. ఏ., బి. ఎస్‌సి., మరియు బి.కామ్. (రెసిడెన్షియల్ రెగ్యులేషన్సు) మరియు పార్టు I — రీ అర్గనైజ్డ్ మూడు యేండ్ల బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్., బి.ఎస్‌సి. (స్పెషల్) హోమ్ సైన్సు మరియు బి.ఏ., సంస్కృత శాస్త్రముల డిగ్రీ పరీక్షలు.	10 జూన్ 1974
3.	పార్టు I—, రెండవ ఏడాది బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్. (రెసిడెన్షియల్ రెగ్యులేషన్స్) డిగ్రీ పరీక్షలు.	12 జూన్ 1974
4.	పార్టు II — రీ అర్గనైజ్డ్ మూడు యేండ్ల బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్., బి.ఎస్‌సి., (స్పెషల్) హోమ్ సైన్సు మరియు బి.ఏ., సంస్కృత శాస్త్రముల డిగ్రీ పరీక్షలు.	21 జూన్ 1974
5.	పార్టు II — మూడు యేండ్ల బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్., (రెసిడెన్షియల్ రెగ్యులేషన్సు) డిగ్రీ పరీక్షలు.	24 జూన్ 1974
6.	పార్టు II—రెండవ ఏడాది బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్. (రెసిడెన్షియల్ రెగ్యులేషన్సు) డిగ్రీ పరీక్షలు.	28 జూన్ 1974
7.	పార్టు II—మొదటిఏడాది బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్. (రెసిడెన్షియల్ రెగ్యులేషన్సు) డిగ్రీ పరీక్షలు.	1 జూలై 1974

పై పరీక్షలన్నింటికి సంబంధించిన హాలు టిక్కెట్టు, టైమ్—టేబిల్సు, మరియు అభ్యర్థులకు సలహాలు గల కాపీలు, ఆ పరీక్ష కేంద్రములకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లకు పంపబడును. అభ్యర్థులందరు ఆయా పరీక్షలు ప్రారంభింపబడుటకు మూడు దినములు ముందుగా తమతమ హాల్ టిక్కెట్టు తీసికొనవలెను.

(ఆర్డరుతో)

యూనివర్శిటీఆఫీసు
తిరుపతి
తేది 16 మే 1974.

(సం) ఎం. కే. రామకృష్ణన్,
రిజిస్ట్రారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజా పనుల శాఖ (ప్రాజెక్టుల విభాగము)
శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు
మెకానికల్ సర్కిల్, శ్రీశైలం డామ్ ఈస్ట్‌పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్
టెండరు నోటీసు నెం. DM4/TP/1/74-75

ఈ క్రింద తెలియచర్చిన రవాణా పనులకు సీలు వేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీర్, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం డామ్ ఈస్ట్‌పోస్టు 518102 కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్‌వారిచే శ్రీశైలం ప్రాజెక్టులో తన కార్యాలయంలో 5.6.74 న 3 గంటలవరకు స్వీకరింపబడును. టెండర్లు అదే రోజు సా. 4 గంటలకు సూపరింటెండింగ్ ఇంజినీర్, మెకానికల్‌సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు వారిచే హాజరైన టెండరర్లు లేక వారి అనుమతి పొంది ఆ సమయమునకు హాజరైన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

వివరములు	సరఫరా కాలపరిమితి	ధరావతు	అమ్మకంచన్నుతో కాంట్రాక్టు చేర్చిటెండరు విధానము డాకుమెంట్లుఖరీదు
ఆం. ప్ర. గుంటూరు జిల్లా, మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ మండి శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ, కుడిగట్లు పై గల శ్రీశైలంప్రాజెక్టుబాచింగ్‌ప్లాంటువద్దకు 1974 నవంబరునుండి 1975 మే, వరకు సిమెంటు రవాణాచేయుట	7 నెలలు	రు. 85850	రు. 20.80 పై ఎల్.ఎస్.

టెండరు డాకుమెంట్లు ఖరీదును (ఎట్టి పరిస్థితిలో తిరిగియివ్వబడదు) నగదుగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, స్టోర్స్ డివిజన్, శ్రీశైలం ప్రాజెక్టు శ్రీశైలం డామ్ ఈస్ట్‌పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసులో చెల్లింపవచ్చును. లేదా పే అండ్ అకౌంట్స్‌ఆఫీసర్, శ్రీశైలం ప్రాజెక్టు వారి పేర్న శ్రీశైలం ప్రాజెక్టు టవున్‌షిప్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మీద డ్రా చేసిన డిమాండు డ్రాఫ్టును టెండరు డాకుమెంట్ల సరఫరా పై పంపే ధరకాన్తుకు జతపర్చవలెను. టెండరు షెడ్యూళ్ల సరఫరాకొరకు ధరకాన్తులు చేరవలసిన ఆఖరు తేది 28.5.1974. టెండరు డాకుమెంట్లను సూపరింటెండింగ్ ఇంజినీర్, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం డామ్ ఈస్ట్‌పోస్టు, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌నుండి ఏ పని రోజులోనైనను ఆఫీసు పని వేళలో 25.5.1974 నుండి 31.5.1974వరకు పొందవచ్చును. వీటిని పోస్టు ద్వారా పంపరు.

గమనిక: (1) టెండర్లను కనీసము 32 రవాణా వాహనములకుస్వంతదార్లయినవారి నుండి మరియు మొదటి తరగతి రిజిస్టర్డు పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు సివిల్‌కంట్రాక్టర్ల నుండి లేక ప్రఖ్యాతి చెందిన కంట్రాక్టర్లనుండి మాత్రమే స్వీకరించెదరు. టెండరు షెడ్యూలు జారీచేయుటకు గాను ఈ విషయంలో తగిన బుజువును దాఖలు పర్చవలెను.

గమనిక: (2) చీఫ్ ఇంజినీర్ ((ప్రాజెక్టు) శ్రీశైలం ప్రాజెక్టు, హైదరాబాద్ వారి వద్ద రు. 50,000 లు శాశ్వత డిపాజిటు చెల్లించి యుండి నిర్ణీత పారములో బాండు వ్రాసియుండిన కంట్రాక్టర్లు, తమ టెండర్లలో బాటు ధరావతు రు. 57225 లు చెల్లించుటకు అనుమతించబడినది.

గమనిక: (3) విజయము పొందిన టెండరరు, చీఫ్ ఇంజినీర్ ((ప్రాజెక్టు), శ్రీశైలం ప్రాజెక్టు, హైదరాబాద్ వారివద్ద 50000 శాశ్వత డిపాజిట్టు చెల్లించియుండవ పక్షంలో తదుపరి డిపాజిట్టు క్రింద రు. 57225లను బ్యాంకు గ్యారంటీ రూపములో రు. 22,50 పైసల స్టాంపు పేపరులో చెల్లించవలెను. రిజర్వు బ్యాంకు చే గుర్తింపబడిన ఏదేని షెడ్యూలు బ్యాంకు నుండి ఈ బ్యాంకు గ్యారంటీని పొందవలెను. బ్యాంకు గ్యారంటీని అకౌంట్సు ఆఫీసర్, శ్రీశైలం ప్రాజెక్టు వారి పేర్న తీసుకొనవలెను.

(సం.) బి. కోటయ్య,
సూపరింటెండింగ్ ఇంజినీర్,
మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

వేలం ప్రకటన

విజయవాడ మునిసిపల్ కార్పొరేషనులో IP No. 50/52, IP 5/53 ఆఫీసులు రద్దయిన గారి ఫైలులు IP No.'s 29 + 30/54 పిటిషనులలో యున్నవ్యక్తులు అయిన శ్రీ వెంకటరత్నం వగైరాల తాలూకు ఆస్తులను 22—6—1974తేది మ.12గంటలనుండి మదిలీపట్టణం కృష్ణాజిల్లా ఆఫీషియల్ రిసీవరు గారిఆఫీసులో బహిరంగముగా వేలంనేయబడును.

The sale is of the right title and interest of the insolvents subject to all risks; burdens and litigations and also subject to the Mortgage decree in O S. 21/67 in favour of K. V. Raghavendra Rao (1 to 6 Items) and also subject to the tenancy rights of the tenants in occupation of the buildings.

వేలంవేయు ఆస్తుల పూర్తి వివరములు వేలం షరతులుఇతరవివరములు మదిలీపట్టణం, కృష్ణాజిల్లా ఆఫీషియల్ రిసీవరుగారి ఆఫీసులో తేది 20—5—74నుండి తెలిసికొనవచ్చును.

వేలంవేయు ఆస్తుల సంగ్రహము
— విజయవాడ ఆస్తులు —

1. కాన్‌వెంటు విధిలో ఉన్న సెంటుటిల్లు కొట్టు,సుమారు 1300చ.గ.స్థలం.
2. కాంగ్రెసు ఆఫీసురోడ్డులో ఉన్న "రాపు మహాల్" పేర—సుమారు—583 చ. గ. స్థలం.
3. సత్యనారాయణపురంలోఉన్న కాళీస్థలం సుమారు 1073 చ.గ.
4. గోవిందరాజులుపేటలో ఉన్న కాళీస్థలం సుమారు—1588 చ.గ.

-- మచిలీపట్టణం ఆస్తి —

5. లాబర్టుసన్‌పేటలో ఉన్న డాబా728 చ.గ. స్థలం.

— మద్రాసు —

6. మద్రాసు—అడయారు గాంధినగరంలో ఉన్న ఆస్తి సుమారు 105 చ. గ. కాళీస్థలం.
7. రామానుజవర్తులపల్లి—దిబ్బ యు. 3—15 in R. S. No. 169—15

ఎం. కుటుంబరావు, అడ్వకేట్,
మచిలీపట్టణం } ఆఫీషియల్ రిసీవర్,
1—5—1974 } కృష్ణా,మచిలీపట్టణం-2

పౌర విమానశాఖ

హైదరాబాదు పౌరవిమానాశ్రయంవద్ద పుస్తకములు, మాగజైన్లు, సిగరెట్లు, టుబాకో, మరియు విమాన ప్రయాణికులకు అవసరమైన యితర సామగ్రి, ఆకర్షకరమైన వస్తువులు, దంతపువస్తువులు, ఫాన్సీ, ఆధునిక వస్తువులు, వర్ణచిత్రములు, ప్రాచీన కాలపు విలువలు గల యితర వస్తువులు విక్రయించుటకు గాను (ట్రావెలర్స్ రిఫ్రెషిమెంట్ స్టాల్ ఏర్పాటు చేయుటకొరకు అనుభవం గల కంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. కాంట్రాక్టు కాలపరిమితి 1—7—1974 నుండి మూడు సంవత్సరములు. షరతులు, నిబంధనలు, లైసెన్సుకు సంబంధించిన యితర వివరములు, టెండరు పారములతో బాటు రు.4.00 ఎంటులనచెల్లించి విమానాశ్రయము అధికారి, పౌరవిమానాశ్రయం, హైదరాబాద్ వారినుండి పొందవచ్చును. టెండర్లు సంపే టెండరు ప్రభుత్వము నెలకు నిర్ణయించిన లైసెన్సు మొత్తము రు. 400 లకు తగ్గకూడదు.

ప్రతి టెండరులోనూ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, ఆస్తులు / నిల్వలకు సంబంధించిన అఫిడవిట్ మరియు ముద్రాసులో ఏదేని షెడ్యూలు బ్యాంకు మీద కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్, మద్రాస్ రీజియన్, మద్రాసు—27 వారి పేర్న డ్రా చేసిన రు. 100 లకు డిమాండ్‌డ్రాఫ్టు ధరావత్తు నిమిత్తము జతపర్చి పంపవలెను. విజయము పొందనటువంటి కంట్రాక్టర్లకు ఈ డబ్బు తిరిగి యివ్వబడును.

టెండర్లను సీలు వేసిన కవర్లయందుంచి "హైదరాబాద్ వద్ద గల సివిల్ ఏరోడ్రోమ్ నందు టి. ఆర్. స్టాలు కు టెండరు" అని కవరు పైన వ్రాసి, శ్రీ వి. కృష్ణన్‌తంపి, కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్, మద్రాసు రీజియన్, మద్రాసు —600027 వారికి 5.6.1974 మ. 12 గంటలలోపు అందునట్లు పంపవలెను.

ఏ కారణము చెప్పకుండా ఏ టెండరు నైనను నిరాకరించు హక్కు, రిజర్వు చేసుకొనబడినది.

ఇతర వివరములను ఏరోడ్రోమ్‌ఆఫీసర్, సివిల్ ఏరోడ్రోమ్, హైదరాబాద్ వారి నుండి ఏ పని రోజులోనైనను ఉ. 11 గంటల నుండి సా. 4 గంటల వరకు పొందవచ్చును. టెండర్లు 5.6.1974 తేదీ మ. 3 గంటలకు కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్‌వారి ఆఫీసు, మద్రాస్ రీజియన్, మద్రాసునందు హాజరైన టెండరర్ల సమక్షంలో తెరువబడును.

davp. 621 (15) 74

ప్రకటన

మాతృశ్రీ హోరియంటల్ అప్పర్ ప్రైమరి పాఠశాల, జక్కిచర్లపూడి పి. ఒ. బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా.
6—6—1974న ప్రారంభింపబడుచున్న పై పాఠశాలలో పనిచేయుటకు అనుభవముగల
1. టి. ఇడి. 4. గ్రేడ్ II తెలుగు
2. సెకండ్ గ్రేడ్ 5. గ్రేడ్ II హిందీ
3. గ్రేడ్ II సంస్కృతం 6. పి. ఇ. టి.
అర్హులు గల, 55 సం.లోపు వయస్సుగల ఉపాధ్యాయులుండి 1—6—1974 రోపుగా కరెస్పాండెంటు గారికి చేరునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి. పేరుపబడిన అభ్యర్థులు తమస్వంతఖర్చులతోయింటర్వ్యూకు హాజరుకావలెను. ప్రభుత్వముచే గుర్తింపబడిన తేదీలు మరియు డి. ఎ. అమ్వబడును.
ఈ పాఠశాలలో 1నుండి 7తరగతులలో విద్యార్థులకు ప్రవేశములభించును. విద్యార్థులకు భోజన, వసతి సౌకర్యములు గలవు. సాధారణ ప్రైమరి, అప్పర్‌ప్రైమరి పాఠశాలలోచదివే వసువిద్యార్థులుకూడాఈపాఠశాలలోచేరవచ్చును.
50 పైసలు విలువగల స్టాంపులు పంపి స్వయముగాగాని పోస్టుద్వారాగాని వివరములలో గూడ దరఖాస్తు పారములు కరెస్పాండెంటు, నారి నుండి పొందవచ్చును

మాతృశ్రీ హోరియంటల్ కళాశాల
జక్కిచర్లపూడి పి. ఒ.
బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా.

పై కళాశాలలో లెక్చరర్లుగా పని చేయుటకు క్రింది అర్హతలు గల 60 సం. లోపు వయస్సుగల అభ్యర్థుల నుండి 24.6.1974 లోపుగా కరెస్పాండెంటుగారికి చేరునట్లు దరఖాస్తులుకోరబడుచున్నవి.దరఖాస్తు కాపీలను ఆంధ్రవిశ్వవిద్యాలయము రిజిస్ట్రారు వారికిని, గుంటూరు—ఉ. ఇ. ఒ. వారికిని పంపవలెను.
1.న్యాయ విద్యాప్రవీణ2.వ్యాకరణ విద్యాప్రవీణ 3.సాహిత్య విద్యాప్రవీణ4.భాషాప్రవీణ(తెలుగు ప్రవీణతో తుల్యమగు శిరోమణి, విద్వాన్ మొ. పరీక్షలలో సుత్తీర్ణులైన వారును దరఖాస్తు పెట్టవచ్చు. అవసరమగుచో అలంకార, న్యాయ, వ్యాకరణ శాస్త్రములు కుట్టుణ్ణముగా బోధింపగల సాహిత్య విద్యాప్రవీణవారును — న్యాయ, వ్యాకరణ శాస్త్రములలో నియమింపబడుదురు.అభ్యర్థులకు 50శాతం తక్కువగా గాకుండా మార్కులు వచ్చియుండవలెను. దరఖాస్తుతోపాటు సర్టిఫైచేయబడిన—జనన తేదీ మరియు యోగ్యతాపత్రములనుజతపర్చవలెను. పేరువబడినవిద్యార్థులుతమస్వంతఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలెను. ప్రభుత్వముచే నిర్ణయింపబడిన జీతములు మరియు డి. ఎ. అమ్వబడును 26—6—74నతేదీనపబడు యీకళాశాలలో
1. భాషా ప్రవీణ 5 సం.లు మరియు 4 సం.ల కోర్సులలో అన్ని తరగతులు
2. సాహిత్య విద్యా ప్రవీణ —డిటో— స్పెషల్ కోర్సులో 4 సం. తరగతితప్ప తరగతులు గలవు.

ఆంధ్ర విశ్వవిద్యాలయమువారి భాషా ప్రవీణ—అడ్మిషన్ పరీక్ష గవర్నమెంటు సంస్కృత ప్రవేశ పరీక్ష, ఓ. యస్. యస్.సి. హోరియంటల్ X క్కాను పరీక్షలలో సుత్తీర్ణులైన విద్యార్థులకు పై కోర్సులో ప్రవేశము లభించును. అర్హులైన విద్యార్థులకు, భోజన, వసతి సౌకర్యములు గలవు. 50 పైసలు విలువ గల స్టాంపులు పంపి, స్వయముగాగాని, పోస్టు ద్వారాగాని నివరములతో గూడ దరకాస్తుపారములను ప్రిన్సిపాల్‌గారి నుండి పొందవచ్చును.

— కరెస్పాండెంటు.

ప్రకటన

కస్తూరిబాగాంధీహోరియంటల్‌మహిళాకళాశాల
శ్రీరామపురం, భీమవరం, ప. గో. జిల్లా

ఈ దిగువ పేర్కొన్న పట్టణాలు గ్రేడ్ అధ్యర్థులనుండి మే 31 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. సంగీతం టీచరు:— సంగీతములో డిప్లమో లేక హయ్యర్ గ్రైనింగు వోకల్ మరియు బంగ్రమము.
2. డ్రిల్లు టీచరు:— డిప్లమో ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లేక సీనియర్ హయ్యర్ గ్రైనింగు.
3. క్రాఫ్టు టీచరు:— కుట్టు పనిలో డిప్లమో లేక హయ్యర్ గ్రైనింగు.

NB: దరఖాస్తు కాపీలు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుకు పంపవలెను.

ఎం. లీలావతమ్మ. కరస్పాండెంటు.

విజ్ఞప్తి

"వైద్య విద్యా" బహు బట్టీ
ఆంధ్రాయుర్వేద పరిషత్తు వైద్యశిక్షణ మహావిద్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికేట్లు పొందదలచినవారు రు. 18—50 పైసలు ది 31—5—74 రోపు ఎం.ఒ. చేయాలి. ఆ తేది రోపు పంపనిచో మహావిద్యాలయంలో సర్టిఫికేట్లు తయారుచేసి అందజేయరాదాలము.
మిమువులేటి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాయుర్వేదపరిషత్తు, విజయవాడ-3.

మెషినరీ అమ్మకము

మూడవ సిద్ధముగానున్న స్వీకరుచుండి ప్రెషన్ లేతులు, షేపర్లు, డ్రిల్లింగ్, మిల్లింగ్, బోరింగు, మిషనులు, మరియు గేర్ హోబర్లు, సిలిండ్రికల్ — సెంటర్‌లెస్ గ్రైండర్లు, వెల్డింగు ట్రాన్సుఫార్మర్లు, ఫుడ్—పర్కింగ్, షిటుమెటల్,కంప్లీటుమెషనరీ లభించును.సులభ మైన నాయిదాలపద్ధతిన విక్రాటుచేయబడును.
Hindustan Machine Craft,286 Linghi Chetty Street, Madras-1 Coimbatore & Bangalore.

ఉదయం ఆటతో
రేపే విడుదల!
ప్రేక్షక
సోదరసోదరమణులకు
నామనవి!

మా అమ్మ కుదిల్చిన సంబంధం
నాకు యిష్టంలేక– ఆ పెళ్ళికొడుకు
దగ్గరకు స్వయంగా వెళ్ళి–
'నేను కిష్టయ్య అనే యువకుణ్ణి
ప్రేమించాను. అతన్నే పెళ్ళిచేసుకుంటాను!
మిమ్మల్ని పెళ్ళిచేసుకోవడం నాకు
ఇష్టం లేదు! ఈ పెళ్ళి మానండి!'
అని చెప్పాను. అతను వినలేదు సరికదా
'చూస్తూ చూస్తూ చెయ్యి
జారవిడుస్తానా?' అన్నాడు,
'నిన్ను చచ్చినా పెళ్ళి చేసుకోను!' అని
నేను భావెంజ్ చేశాను!
నా భావెంజ్ నిలుపుకున్నానా? లేదా?...
'కవిసాక్షిన కాలం' చిత్రంలో
చూడండి!
కె.శే. విలారాణి నటించిన..
ఆఖరి చిత్రం!.....
యం.యస్.యస్ సమర్పణలు
కవిసాక్షిన కాలం
దర్శకత్వం: మంగళపల్లి రంగారావు
నిర్వహణ: సంగీతరావు గుమ్మాభారావు
SUVARNA



9-6-74 ఆదివారం సాయంత్రం 6 గంటలకు విజయవాడ మధు గార్డెన్స్ నందు శాస్త్రీయ (డిస్కో లేదా టేపురికార్డు) డాన్సు పోటీలు జరుగును. స్త్రీలకు మాత్రమే. వివరములకు :— నటరాజ నృత్య నికేతన్, లబ్బీపేట, విజయవాడ—10.

రేపే విడుదల!
ఈ దిగువ కేంద్రములలో
ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ ...	లీలా మహల్
విజయవాడ ...	శ్రీ వెంకటేశ్వర (ఎ.సి)
గుంటూరు ...	కృష్ణమహల్
గుంటూరు ...	విజయలక్ష్మి టాకీస్
విశాఖపట్నం ...	రాజేశ్వరి కళామందిర్
రాజమండ్రి ...	శ్యామలా టాకీస్
కాకినాడ ...	పద్మనాభా టాకీస్
నెల్లూరు ...	వినాయక సినిమా
తెనాలి ...	అలంకార్ టాకీస్
విజయనగరం ...	శ్రీ కృష్ణ సినిమా
ఏలూరు ...	రమా మహల్
భీమవరం ...	పద్మశ్రీ పిక్చర్‌ప్యాలెస్
మచిలీపట్నం ...	శ్రీనటరాజ్ పిక్చర్‌ప్యాలెస్
గుడివాడ ...	నీలా మహల్
తణుకు ...	నరేంద్ర చిత్రమందిర్
ఒంగోలు ...	శ్రీరామ్ పిక్చర్ ప్యాలెస్
అమలాపురం ...	లీలా మహల్
తాడేపల్లిగూడెం ...	ప్రభాత టాకీస్
అనకాపల్లి ...	రాజా పిక్చర్ ప్యాలెస్
చీరాల ...	శ్రీ గోపాలకృష్ణ టాకీస్
శ్రీకాకుళం ...	సూర్య మహల్
* * * *	
హైదరాబాద్ ...	శాంతి (ఎ.సి.)
హైదరాబాద్ ...	శ్యామ్
సికింద్రాబాద్ ...	రాజేశ్వర్
వరంగల్లు ...	రాజరాజేశ్వరి టాకీస్
ఖమ్మం ...	శ్రీ సుందర్ టాకీస్
* * * *	
తిరుపతి ...	వి. వి. మహల్
కర్నూలు ...	అలంకార్ టాకీస్
అనంతపూర్ ...	నీలం థియేటర్
బళ్ళారి ...	ముబారక్
కడప ...	వెంకటేశ్వరపిక్చర్‌ప్యాలెస్